ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 13, ఫిబ్రవరి 2023 16 పేజీలు

## అంతా రామమయం



16లో..

# పైసలేవి.. స్వామీ?



సీతారామ లిఫ్ట్ పనులను పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు(ఫైల్)

2లో..

- సీతారామలిఫ్ట్ బాధితులకు మోక్షమెప్పుడు
- జారీకాబడిన టోకెన్ నగదు ఉందా? పోయిందా?
- కంప్లిషన్ షెడ్యూల్ గత ఏడాది సెప్టెంబర్‌లోనే
- రూ.26వేల885కోట్ల తాజా బడ్జెట్‌తోనైనా పనులు సాగేనా

అశ్వారావుపేట-సత్తుపల్లి /ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వ ప్రతిష్ఠాత్మక సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ భూనిర్వాసితులకు మోక్షమెప్పుడో తెలియడం లేదు. అశ్వారావుపేట మండలం మొదలుకుని సత్తుపల్లి చివరిదాకా ఈ రెండు డివిజన్లలో మాత్రమే గరిష్ఠంగా రూ.6 కోట్ల పేమెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. లిఫ్ట్ మనుగడకు జరిపిన భూసేకరణ బాపతు చెల్లింపులివి. పేద రైతుల నుంచి ఇందు కోసం ల్యాండ్‌ని ఎక్వయిర్‌చేసి, ఆ విస్తీర్ణాన్ని రెవెన్యూ రికార్డులనుంచి కూడా తొలగించేశారు తప్ప..,పరిహారం ఇవ్వకపోతే పాపం వాళ్లేం తింటారనే కనీస కనికరం కూడా ఇరిగేషన్ వారికి లేకపోవడం బాధాకరం. మండలంలోని ఆసుపాక-తిరుమలకుంట-రెడ్డిగూడెం పరిసరాలతో పాటు, దమ్మపేట-సత్తుపల్లి మండలాల పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఇంకా 60 ఎకరాలకు పైగా నష్టపరిహారం ఇవ్వాలి. ఇందులో చాలామంది తెలంగాణా హైకోర్టుని కూడా ఆశ్రయించారు. రిట్‌పిటిషన్ నెంబర్: 12750/2021, 26746/2022, లపై తిరుమలకుంట లో తెల్లం లక్ష్మడు, అలానే రిట్‌పిటిషన్ నెంబర్: 17475/2021 ద్వారా



ఇల్లందు, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భుజాలు కాయలు కాసేలా జెండాలు మోసి చెమడోడ్చి గెలిపిస్తే మీ శ్రమనంతా స్థానిక ఎమ్మెల్యే దొరగారి దొడ్లో తాకట్లు పెట్టారని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. పార్టీని మోసం చేసిన నేతలను నడిబజారులో పాతరేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాదయాత్రలో భాగంగా ఆదివారం ఇల్లందులో జరిగిన సభలో ఆయన ఎమ్మెల్యే భర్త హరి సింగ్ టార్గెట్‌గా దుమ్మెత్తిపోశారు. ఈ హరికి తను తిన్నది చాలక ఎదుటి వారిని తిన్నా చాలదన్నారు. ఇసుక దందా ఎవరిది అంటే ఈ ప్రాంత ప్రజలు హరి పేరు చెబుతున్నారని, ఇటుక దందాలో హరి, కమీషన్లలో హరి, ఇలా ఎక్కడ విన్నా హరినామమే వినిపిస్తుందని ఆరోపించారు. సీతారామా ప్రాజెక్టు పనులు నిలిచిపోవడానికి కూడా ఈ హరే కారణమని, 30శాతం కమీషన్‌లు డిమాండ్ చేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వ అధికారులను చివరికి సింగరేణి కార్మికులను కూడా ఈ హరి వదలడం లేదని అన్నారు. పార్టీని మోసం చేసి ప్రజలను దోచుకుంటున్న ఈ నేతలను నడిదారుల్లో

# కాంగ్రెస్ కార్యకర్తల శ్రమను దొరగారి దొడ్లో తాకట్టు పెట్టిన్రు

- పార్టీని మోసం చేసిన వారిని నడి బజారులో పాతరెయ్యండి
- ఈ హరికి ఎంత తిన్నా చాలదు
- ఇసుక, ఇటుక దందాలన్నీ హరివేనట
- సీతారామ ప్రాజెక్టులోనూ 30శాతం కమీషన్ అడిగాడట
- ఇల్లందు ఎమ్మెల్యే దంపతులపై రేవంత్‌రెడ్డి ఫైర్



2లో..

## రామయ్య సేవలో ప్రముఖులు



16లో..

## ముత్యాలమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం

కిక్కిరిసిన ఆలయ పరిసర ప్రాంతాలు



16లో..

## ఆ 12 మందికి రాజకీయ పాతర తప్పదు

- అసెంబ్లీ గడప కూడా తాకనివ్వం
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై బీజేపీ వైఖరి స్పష్టం చేయాలి
- మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బేషరతుగా అప్పగించాలి
- టీపీసీసీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు రేవంత్‌రెడ్డి

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12ః కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలిచి కార్యకర్తలను, పార్టీని మోసం చేసి కమిషన్ల కోసం, కాంట్రాక్టుల కోసం చేస్తున్న అక్రమాలు కప్పిపుచ్చుకోవడం కోసం పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావుపై టీపీసీసీఅధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హాత్ సే



2లో...

# పైసలేవి స్వామీ ?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇదే గ్రామ నివాసి చీదర కొర్రాజులు, సతుపల్లి మండలం యాతాలకుంటకు చెందిన 30 మంది బాధితులు మరో రిట్‌నెంబర్: 18393/2022 ద్వారా హైకోర్టులో పిటిషన్లు వేసి, తమకు న్యాయం చేయాలని, ఇప్పటికే తమ భూములను అధికారికంగా సేకరించినట్లు ప్రకటించేసి, పరిహారాన్ని మాత్రం చెల్లించకుండా అవస్థలపాలు చేస్తున్నారని, వారు కోర్టు వారికి విన్నవించుకున్నారు. వీరంతా పేద గిరిజనులే కావడం గమనార్హం. ఈ క్రమంలో ఇరిగేషన్ విభాగం ఒక టోకెన్‌ని సాక్షాత్తూ కోర్టుకు నివేదించింది. అందులో ఏముందో ఒక్కసారి చూద్దాం.

**రూ.96లక్షలకు టోకెన్ జారీ అయింది : ఇరిగేషన్**

రిట్‌నెంబర్లు:12750/2021, 26746/2022 ల సందర్భంగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)-సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్, పాల్వంచ వారు, హైకోర్టుకి ఒక నివేదిక సమర్పించారు. భూసేకరణ బకాయిలు చెల్లించాల్సిన విషయాన్ని అందులో వారు అంగీకరించారు. ఆర్‌సినెంబర్: ఎ5/423/2019 ( తేది: 17.08.2019) ద్వారా కొత్తగూడెం అసిస్టెంట్ పేఅండ్ అక్కౌంట్స్ ఆఫీసర్ వారికి "టోకెన్ నెంబర్: 2250453990 తేదీ: 21.03.2022 తో రూ.95లక్షల55వేల420 ల (మొత్తం చెల్లింపుల బకాయిలో ఇదొక పార్ట్)" బిల్లు తయారుచేసి పేమెంట్‌కోసం సమర్పించినట్లు తెలిపారు. ఈ నివేదిక కోర్టుముందుచి నెలలు గడిచిపోతున్నా..,అసలా బిల్లు ఏమయిందో ? ఎక్కడుందో ? అసలిప్పుడు ఉందో లేదో ? కూడా తెలియని పరిస్థితి. పాత బడ్జెట్‌ని వినియోగించకపోతే అది లాప్స్ అవు తుంది. ఈ విషయంలో స్పష్టత లేదు. వివరించి చెప్పే నాధుడు లేడు. వీరికి డబ్బులు చెల్లించకుండా కాలువ నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్ళ బోమని అధికారులు అంటున్నారు. అది జరిగేదెప్పుడో.,ప్రతిష్ఠాత్మక లిఫ్ట్ ముందుకు సాగేదెప్పుడో అంతా అగమ్యగోచరమేననే విమర్శలు అనివార్యమేకదా.

**తాజా బడ్జెట్ కేటాయింపుల్లోనైనా పనులు సాగేనా ?**

ఇంతకుముందు మన వ్యాసంలో చెప్పుకున్నట్లు ఈ సీతారామాలిఫ్ట్ ని పూర్తిచేయడానికి సర్కార్ చాలా ప్రతిష్ఠాత్మక ఏర్పాట్లు చేసింది. 2022 సెప్టెంబర్ మాసాంతానికల్లా మొత్తం ప్రాజెక్ట్‌ని పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేశారు. సరే అనుకున్న సమయానికి పూర్తవడానికి చాలా ఇబ్బందులు ఉంటాయి. దాన్ని తప్పుపట్టనవసరం లేదు. అయితే బడ్జెట్ ఎలొకేషన్స్ పరిశీలిస్తేనే అనుకున్న స్థాయిలో వేగం పుంజుకుంటుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. అశ్వాపురం మండలం అమ్మగారిపల్లె వద్ద 36.57టిఎంసిఎఫ్‌టి ల నీటితో ఒక బ్యారేజ్‌ని కూడా ఈ లిఫ్ట్‌లో డిజైన్‌చేసిన విషయం తెలిసిందే. ఈ ఒక్క పోర్షన్‌కే రూ.2700 కోట్ల అంచనా ప్రతిపాదనలున్నాయి. 10.01.2021 తేదీన ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్, ఇరిగేషన్ ముఖ్యకార్యదర్శి రజిత్‌కుమార్‌ల నేతృత్వంలో బిజికొత్తూరు వద్ద ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం పెట్టి, 2022-సెప్టెంబర్ నాటికల్లా మొత్తం ప్రాజెక్టుకి తుది రూపం తేవాలనే లక్ష్యం నిర్దేశించారు. ఇది జరిగి రెండేళ్ళు దాటింది. కనీసం ఆరేడు కోట్ల రూపాయల నిరుపేద గిరిజనుల భూసేకరణ పైసలు చెల్లించడానికే ఇరిగేషన్ వారు ఆపసోపాలు పడుతున్నారు. అలాంటప్పుడు ఇక భారీ పంప్‌హౌస్‌లు, కఠినమైన టన్నెల్ నిర్మాణాలు, బ్యారేజ్ పనులు, ఇలాంటి టాస్క్‌లెన్నో ఇంకా మిగిలి ఉన్నాయి. మరి అవేంచేస్తారో అనే సందేహాలు కలుగుతాయి. ప్రస్తుత 2023-2024 ఆర్ధిక బడ్జెట్‌లో ఇరిగేషన్ పనుల కోసం రూ.26వేల885 కోట్లను కెసిఆర్ సర్కార్ కేటాయించింది. మొత్తం ఐదు ప్రధాన ఆన్‌గోయింగ్ ప్రాజెక్టలను ఆ బడ్జెట్‌లో ప్రస్తావిస్తూ..,సీతారామలిఫ్ట్ ఇరిగేషన్‌ని కూడా పేర్కొన్నారు. 15.12.2022 నాటికి ఇంకా ఈ సెక్టార్‌లో రూ.7500 కోట్ల పెండింగ్ బిల్స్ ఉన్నట్లు అందులో చెప్పారు. ఇందులో సీతారామాలిఫ్ట్ బకాయిలూ ఉంటాయి. 2022-2023 వార్షిక బడ్జెట్‌లో నీటిపారుదల రంగానికి ఇచ్చిన కేటాయింపుల కన్నా.,ప్రస్తుత 2023-2024 ఎలొకేషన్స్ అదనంగా మరో రూ.4,193కోట్లు అదనంగా ఇవ్వడం గమనార్హం. అందువల్ల ఇకనుంచయినా సీతారామాలిఫ్ట్ పురోగతికి ఆటంకంగా ఉన్న భూసేకరణ బకాయిలతో పాటు, తత్తిమా భాగమంతా విజయవంతంగా పూర్తవుతుందనే ఆశిద్దాం. ఐతే ఇక్కడో ట్విస్ట్ ఉంది. ఏమంటే..,కేంద్ర రుణపరిమితి నిబంధనల (ఎఫ్ఐఎస్‌సిఎల్ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్) ప్రమేయాన్ని కూడా ఈ బడ్జెట్‌లో పొందుపరిచారు. ఈ ఇరిగేషన్ అభివృద్ధికోసం అవసర మయ్యే రుణాల విషయంలో కేంద్ర ఆంక్షలు ఆటంకాలుగా ఉన్నాయని చెప్పడం ఆసక్తికరంగా ఉన్నది. బహుశా ఈ ఆంక్షలే అడ్డుగా నిలుస్తాయో ఏమిటో ?

# ఆ 12 మందికి రాజకీయ పాతర తప్పదు

**(మొదటి పేజీ తరువాయి..)**



హాత్ జోడో పాదయాత్రలో భాగంగా శనివారం రాత్రి పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలంలోకి ఆయన చేరుకున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విడిదిలో ఆదివారం ఉదయం విలేకరులతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తనదైన శైలిలో ఆయన గట్టి హెచ్చరికలు చేశారు. రాబోయే కాలంలో 12 మందిని అసెంబ్లీ మెట్లు కూడా ఎక్కనివ్వకుండా రాజకీయ పాతర వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గట్టి ప్రణాళికతో ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యంగా పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై 2018లో గెలిచిన స్థానిక శాసనసభ్యులు తన ఫిరాయింపు పార్టీలోని పెద్ద సార్‌ను చూసుకుని అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. దోపిడి విధానంతో దాతలు ఇచ్చిన స్థలంలో కార్యకర్తల చందాలతో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకుని దుర్మార్గమైన చర్యకు పాల్పడ్డారన్నారు. స్థానిక శాసన సభ్యుడికి టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో గౌరవంగా చెప్పుతున్నామని, రాజకీయాల్లో కొంత విజ్ఞత ప్రదర్శించాలని, అధికారం ఉందనో.. ప్రభుత్వంలో ఉన్నామనో... అతిగా వ్యవహరిస్తే సరైన సమయంలో సరైన రీతిలో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. మర్యాదగా పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీకి స్వాధీనం చేయాల్సిందిగా స్థానిక శాసన సభ్యుడికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నాననో.. అధికారంలో ఉన్న బాస్ ముఖ్యమంత్రిగా ఉన్నాడనో... ఏ తప్పుడు పనులు చేసినా అండగా ఉంటారనో భావిస్తే కొత్త సంవత్సరంలో తమ హయాంలో కొత్త ప్రభుత్వం ఏర్పడబోతుందని అప్పుడు తాము తీసుకోబోయే చర్యలకు సిద్ధంగా ఉండాలని పినపాక ఎమ్మెల్యేను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి ఫిరాయింపులకు పాల్పడిన 12 మందిపై పార్టీ కార్యకర్తలు స్పష్టమైన విధానంతో బుద్ధిచెప్పేందుకు సిద్దంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 2018లో కాంగ్రెస్ బీ-ఫామ్‌పై గెలిచి ఫిరాయింపులకు పాల్పడ్డ 12 మంది ఎమ్మెల్యేల్లో ఇప్పటికే కొంత మంది మంత్రులుగాను, కాంట్రాక్టర్లుగాను పలు రకాలుగా వివిధ పదవులు అనుభవిస్తూ ఆర్థికంగా బలోపేతం అయ్యారన్నారు. వీరిలో ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ శ్రేణులు అహర్నిషలు వీరి ఓటమి కోసమే పని చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫిరాయింపుల మూలంగా పొందిన లబ్ధిని, ఆర్థిక లావాదేవీలను పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామన్నారు. పార్టీ ఫిరాయింపులపై మోయినాబాద్ పోలీసులకు, రాష్ట్ర డీజీపీకి, సీబీఐ ఛీఫ్ సెక్రటరీకి లేఖలు రాయడం జరిగిందన్నారు. ఈ కేసుతోపాటు 12 మంది ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై కూడా పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, సీబీఐతోపాటు మోయినాబాద్ పోలీసు స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ పోలీసులు కేసీఆర్ ఒత్తిళ్లకు లొంగి కేసు నిర్వీర్యం చేసే పరిస్థితి వస్తే మోయినాబాద్ కేసుతోపాటు మొత్తం ఫిరాయింపుల వ్యవహారంలో నిగ్గు తేల్చాల్సిందిగా ప్రధానమంత్రి మోదీకి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అమ్ముడుపోయ్యేందుకు అలవాటు పడ్డ ఇటువంటి ఎమ్మెల్యేలపై గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పార్టీ ఫిరాయింపులే ప్రధాన ఎజెండాగా పాలన నడుపుతున్న కేసీఆర్‌ను నిత్యం ఎండగడుతున్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలు మోయినాబాద్ ఫామ్ హౌజ్ కేసుకే ఫిరాయింపుల అంశాన్ని పరిమితం చేయకుండా మొత్తం కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారాన్ని కూడా పూర్తి స్థాయి విచారణ జరిపేలా బీజేపీ అధ్యక్షుడి హోదాలో బండి సంజయ్, కేంద్ర మంత్రి హోదాలో కిషన్‌రెడ్డిలు సీబీఐపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ అంశంపై ఉదాసీన వైఖరి వ్యహరిస్తే బీఆర్ఎస్, బీజేపీలు ఒకే తానులోని రెండు ముక్కలుగా తెలంగాణ ప్రజలు భావించాల్సి వస్తుందన్నారు. దీంతోపాటుగా తెలంగాణ రాష్ట్రంలో ధరణి పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ భూ కుంభకోణానికి తెరలేపారని, ధరణి లోపాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గ్రామ స్థాయిలో ఉండాల్సిన రెవెన్యూ రికార్డులను కలెక్టర్ కార్యాలయాలకు మాత్రమే పరిమితం చేయడంలో పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. భూముల విలువలు అధికంగా ఉన్న చోట 100 సంవత్సరాలుగా ఉన్న రికార్డులు మొత్తం మాయం చేసేందుకు అవసరమైతే తగలబెట్టేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ పన్నాగం పన్నారన్నారు. ప్రధానంగా రాష్ట్ర రాజధానికి ఆనుబంధంగా ఉన్న సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయాల్లోని రికార్డు రూంలు అన్ని షార్టు సర్క్యూట్ పేరుతో అతి త్వరలో తగలబడి పోతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రధాన ఎజెండాగా తాము ప్రకటించినట్లు ధరణిని పూర్తి స్థాయిలో ఎత్తివేస్తామన్నారు. పేదవాడి పక్కా ఇంటి కల నెరవేర్చేందుకు ఇళ్లు కట్టుకునే వీలు ఉన్న ప్రతి ఒక్కరికి గతంలో మాదిగానే రూ.5లక్షల నిధులు ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు చేస్తామన్నారు. కౌలు రైతులకు కూడా రూ.15వేల రైతు బంధు అందించడం ప్రధాన ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వంతో ముందుకు రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఏఐసీసీ నేత మల్లు రవి, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చంద లింగయ్య దొరలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల శ్రమను దొరగారి దొడ్లో తాకట్లు పెట్టిన్రు

**(మొదటి పేజీ తరువాయి..)**

పాతరేయాలని ఆయన పిలుపునిచ్చారు. పోడు భూములకు పట్టాల హామీని ఎవరూ నమ్మొద్దని అన్నారు. పట్టాలు ఇవ్వకుండా రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తే బీఆర్ఎస్ నేతలను చెట్లకు కట్టేయాలని అన్నారు. దళిత, గిరిజన ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. సభ అనంతరం రేవంత్‌రెడ్డి తన పాదయాత్రను ఇల్లందులో ముగించుకుని పినపాక నియోజకవర్గంలో అడుగుపెట్టారు.

# బొడ్రాయి గ్రామదేవతకు ఎంపి కవిత పూజలు

## బొనం చెల్లించిన ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి

## ఘనంగా బొడ్రాయి తిరుగువారం వేడుకలు

**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** గతవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో కన్నులపండుగగా భక్తిశ్రద్ధలతో జరిగిన బొడ్రాయి గ్రామదేవత విగ్రహపునప్రతిష్ట వేడుకల్లో భాగంగా ఆదివారం తిరుగువారాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత బొడ్రాయి గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్‌శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి సతీమణి పాల్వాయి సౌజన్యలతో కలసి భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు బొనాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్‌పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో రైతులకు గుండెకోత

## చేతికి వచ్చిన పంట ఎండి పోతుంది ..

## రైతులకు 24 గంటల కరెంటు ఏమైంది కేసిఆర్

## రేపటి కిసాన్ కాంగ్రెస్ సబ్ స్టేషన్ ఎదుట చేపట్టే ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలి

## కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క

**ములుగు రూరల్, ప్రభాతవార్త :**



ములుగు మండలం రామచంద్రపూర్ గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెళ్ళి రాజేందర్‌గౌడ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి మరియు ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ .. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో నీరు లేక మోడు వారితే ఆ రైతన్నల మనోవేదన వర్ణనాతీతంగా ఉంటుందని, తెలంగాణలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదన్నారు. రాష్ట్రంలో చేసే పనుల కంటే కేసిఆర్ చెప్పే గొప్పలే ఎక్కువగా ఉంటాయని, ఈ కరెంటు కోతలు 24 గంటల విద్యుత్ విషయంలో మరోసారి రుజువైందని ఎద్దేవా చేశారు. ప్రజలపై కరెంటు చార్జీల రూపంలో రూ.16 వేల కోట్ల భారం వేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. పంటలు పండే సమయంలో కరెంటు కట్ చేస్తున్నారని సీతక్క మండిపడ్డారు. నాణ్యమైన కరెంటు అందించి రైతులను ఆదుకోవాలని, రేపు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదుట చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తరలిరావాలని సీతక్క ప్రజలకు, రైతులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎం.డీ.ఛాంద్‌పాషా, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కరివేద రాజీరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మూల రవీందర్, సాదం సాంబయ్య, హట్కర్ స్వామి, పోరిక ప్రమీల, వేములపల్లి స్వామి, గుగులోత్ కరణ్‌సింగ్, కాసుల వెంకటేశ్వర్లు, గూడూరు లలితవీరారెడ్డి, రాయికంటి కుమారస్వామి, అజ్మీరా మోహన్, బేతి రాజిరెడ్డి, కడికొండ శ్రవణ్, గొర్రె సుధాకర్, కోరుకొప్పుల గోపాలస్వామి, అజ్మీరా జగ్గు, బొద్దుల మార్కెండేయ, రుద్రాదపు ప్రభాకర్, వెంకటేశ్వర్లు,గవస్కర్, సాధం వెంకన్న, భూక్యా విలేందర్, నంద రవి, క్రాంతి, తుమ్మ జయరెడ్డి, కత్రోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### సీతారామ ప్రాజెక్టు కాల్వ కింద భూములు

# కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

కామేపల్లి, ప్రభాతవార్త:

సీతారామ ప్రాజెక్టు కాల్వ కింద భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ

డిమాండ్ చేశారు.కామేపల్లి, ఏన్కూరు, గార్ల, డోర్నకల్‌లకు సంబంధించి కాల్వల కింద భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని ఆదివారం కోరారు.సోమవారం ఈ మేరకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే లిఖితపూర్వకంగా ప్రభుత్వం,అధికారయంత్రాంగంకు విన్నవించడం



జరుగుతుందన్నారు.గత 4సంవత్సరాల నుండి రైతుల భూములను ప్రాజెక్టు కాల్వ పేరుతో తీసుకుని నష్టపరిహారం ఇవ్వకపోగా రైతుబంధు కూడా నిలిపివేయడం జరిగిందని అన్నారు.రైతులు 2సంవత్సరాల నుంచి కాల్వలు వస్తున్నాయనే పేరుతోనే పంటలు వెయ్యలేదని,తద్వారా రైతులకు అనేక నష్టాలు వచ్చాయని, పోతున్న భూములకు నిర్ధిష్టమైన సర్వే నిర్వహించకపోవడం వల్ల రైతుల భూముల్లో బావులు, పైపులు, చెట్లు ఉన్నప్పటికి వాటిని సర్వేలో చేయలేదని తక్షణమే రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోతే మా భూములు మాకు ఇవ్వాలన్నారు.ఇప్పుడున్న భూమి వ్యాల్యూషన్ ప్రకారంగా రైతలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో రైతులు రామిరెడ్డి, బాలాజీ, రంగయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12



సింగరేణి మండలం మాదారం పంచాయతీలో తరచుగా విద్యుత అంతరాయం కలుగుతుండటంతో సమస్య పరిష్కారానికి మాదారం సర్పంచ్ నరేష్ నాయక్, పాలకవర్గం సహకారంతో విద్యుత్ స్తంభాలను ఏరాపటు చేసారు. పంచాయతీలో 85 విద్యుత్ స్థంభాలు అవసరం ఉండగా పల్లెప్రగతి 30 రోజుల ప్రణాళిక ద్వారా విద్యుత్ అధికారులు సహకారంతో 35 మిడిల్ స్తంబాలను ఏర్పాటుచేసారు. అదేవిధంగా ప్రధాన మంత్రి గ్రామీణ యోజన పథకం కింద రూ. 3లక్షల 50వేల నిధులతో 43 విద్యుత్ స్థంబాలకు నిధులు కేటాయించి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## ప్రభాకర్‌ను పరామర్శించిన మందకృష్ణ మాదిగ

కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడిపల్లి ప్రభాకర్‌ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పరామర్శించారు.ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభాకర్ తీవ్రంగా గాయపడటంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించారు.అధైర్యపడొద్దు అండగా ఉంటానని అన్నారు.అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న మద్దులపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందుల ప్రభాకర్,రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిప్పలపల్లి సత్యంను కూడా పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉపేందర్, మామిడాల మోహన్‌రావు, పాటిబండ్ల ప్రసాద్, పగిడిపల్లి సతీష్, చిప్పలపల్లి సత్యం, ఆదెర్ల లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యస్.ఐ గా షాహినా

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 12 , ప్రభాతవార్త




అన్నపురెడ్డిపల్లి మండల నూతన యస్.ఐ గా యస్.డి షాహినా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పని చేస్తున్న యస్.ఐ విజయ కొత్తగూడెం వన్‌టౌన్‌కు బదిలీకాగా ఆమె స్థానంలో షాహినా బాధ్యతలుస్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తనకు సహకరించాలని కోరారు.

## నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి



అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 12 , ప్రభాతవార్త

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని మండలంలో నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తుచర్యలు చేపట్టాలని స్థానిక శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆదేశించారు. ఆదివారం మండల పరిధిలోని పెంట్లం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మతల్లి, కాటమయ్య దేవాలయ శంఖుస్థాపనకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో జరిగే శుభకార్యాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సాపురం గ్రామంలోని పలు కుటుంబాలకు చెందిన మహిళలు తమకు మిషన్ భగీరధనీళ్ళు రావటం లేదని విన్నవించారు. సంబందిత అధికారులకు చెప్పినా పట్టించుకోవటం లేదంటూఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించిన యమ్మెల్యే 24 గంటల్లో నీటి సమస్యను పరిష్కరించాలనియంపిడిఓ రేవతిని చరవాణిలో ఆదేశించారు. యమ్మెల్యే వెంట బారాసా మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు,నాయకులు వెంకటేశ్వరరావు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, రాంబాబు, నర్సా రెడ్డి గోపినాథ్ తదితరులు ఉన్నారు,

## ప్రజా ఘోష - బీజేపీ భరోషా



సత్తుపల్లి, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లలో భాగంగా ఆదివారం సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలోని ప్రకాష్ నగర్‌లో కార్యమ్రాన్ని నిర్వహించారు. ప్రజా ఘోష - బీజేపీ బరోషా కార్యక్రమాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ 229, 30, 31 కేంద్రాలలో ఇంచార్చి వందనపు భాస్కర్‌రావు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు మాట్లడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు చేసిన వాగ్దానాలు మరిచి ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతూ మూర్ఖత్వ పాలన కొనసాగిస్తున్నారని ఇట్టి పాలనను ప్రజలు ఎండగట్టాలని రామలింగేశ్వరరావు ప్రజలను జాగృతి పరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆంచట నాగస్వామి, షేక్. సుబాని, పోలింగ్ బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, రాము పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలతో బావిలో దూకిన తల్లి

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో ఘోర విషాదం చోటు చేసుకుంది.ఇద్దరు పిల్లలతో సహా తల్లి వ్యవసాయ భావితో దూకగా అందులో తల్లి కావ్య(38),ఆమె చిన్న కుమారుడు శశిదర్(6) నిపోయాడు.అదృష్టవశాత్తు పెద్ద కుమారుడు విద్యాదర్‌ను(8) చుట్టు పక్కల వారు కాపాడడం జరిగింది.సంఘటనా స్థలంలో ఆమె పెద్ద కుమారుడు విద్యాదర్‌ను ఏ జరిగిందని అడగగా తను చెప్పిన వివరాల ప్రకారం వ్యవసాయ పనులకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఆమె తల్లి ఈత కొడుదాం అని చెప్పిందని నీను వద్దన్నానని చెప్పానని ముందుగా తన తమ్ముడిని బావిలో నెట్టి,తర్వాత తనును నెట్టి ఆ తర్వాత తన తల్లి దూకినట్టు చెప్పాడు.ఉదయం ఇంట్లో గొడవ కూడా జరిగినట్లు చెప్పాడు.స్తానికులు వివరాల ప్రకారం విద్యాదర్ బావిలో ఉన్న పైప్‌పు పట్టుకుని గట్టిగా అరవగా చుట్టు పక్కల వారు వచ్చి విద్యాదర్‌ను కాపాడినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీసి పోస్‌మార్టం నిమిత్తం ఎంజిఎమ్ అసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## కాకతీయ వర్సిటీ అధ్యాపకురాలు మృతి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్న డాక్టర్ కందాల శోభ ఆదివారం సాయంత్రం ఎంజిఎం ఆస్పత్రిలో మృతిచెందాడు. డాక్టర్ శోభారాణి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. డాక్టర్ శోభారాణి మృదుస్వభావి గల వ్యక్తి, గొప్ప సాహితివేత్త, రచయిత, కవి విమర్శకురాలు, అంతకుమించి మంచి అధ్యాపకురాలు. ప్రతీ వ్యక్తితో స్నేహాభావం కలిగి ఉండేవారు. . నిత్యం సమాజం సామాజిక వ్యవస్థ, వ్యవహారాలు గూర్చి చర్చించేవారు. డాక్టర్ శోభారాణి మృతిపట్ల కాకతీయ విశ్వవిద్యాలయం అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియచేశారు.

## సబ్ స్టేషన్ ఎదుట వైఎస్ఆర్ టీపీ ఆందోళన




కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రకటిత విద్యుత్ కోతలను తక్షణమే ఎత్తివేయాలని వైఎస్ఆర్ టీపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు బానోత్ సుజాత మంగీలాల్ డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం కొత్తలింగాల 33/11కెవి విద్యుత్ ఉప కేంద్రం ఎదుట ఆదివారం రైతులు నిరసన దీక్ష నిర్వహించారు.ఉచిత విద్యుత్‌ను పటిష్టంగా అమలు చేయాలని, ఏసీడీ చార్టీలను పూర్తిగా రద్దు చేయాలని,నాణ్యమైన విద్యుత్‌ను వ్యవసాయ రంగానికి సరిపడా సరాఫరా చేసి పంటలను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ప్లేకార్డులు,బ్యానర్లు చేతపట్టి ఆందోళననిర్వహించారు.డిమాండ్లతో కూడిన మెమోరాండంను ట్రాన్స్‌కో అధికారులకు అందజేశారు.అనంతరం సుజాత మంగీలాల్ మాట్లాడుతూ రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని, ఏసీడీ చార్జీలను రద్దు చేయాలన్నారు.విద్యుత్ కోతల కారణంగా రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయా సమస్యలను పరిష్కరించి సర్కార్ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.లేని యెడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో వైఎస్ఆర్ టీపీ మండల అధ్యక్షులు రెడబోతు సత్తిరెడ్డి, మండల నాయకులు గుండ్ల రమేష్, పగిడిపల్లి కాటయ్య,బి.శంకర్,రామా, రామచందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్‌లాల్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



కామేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకోవాలని ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ పిలుపునిచ్చారు.కామేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు తాళ్ళగూడెం స్టేజీ వద్ద ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి బోకేను అందజేశారు.ఈ కార్యక్రమంలో బెల్ మేనేజర్ గుగులోత్ రవి, సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, అంతోటి అచ్చయ్య, సూడా డైరెక్టర్ బండారు కృష్ణ, వాంకుడోత్ నరేష్,యువజనులు అజ్మీరా రమేష్, కృష్ణ,కన్నమాల శ్రీను పాల్గొన్నారు.

## హాత్‌సేహాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

### నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి

*పరకాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*



హాత్ సే హాత్ జోడో యాత్రను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి కోరారు. ఆదివారం హన్మకొండలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందేశంను గడప గడపకు తెలియచేసేందుకు కార్యకర్తలు అందరు కృషి చేయాలని, రైవంత్‌రెడ్డి పాదయాత్ర సమ్మక్క- సారలమ్మ తల్లుల సాక్షిగా ప్రారంభమైందని తెలిపారు. నియోజకవర్గంలో పాదయాత్ర ఉంటుందని ఆ సమయంలో సామాన్య ప్రజానీకం, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలుపించేందుకు నాయకులు కార్యకర్తలు, కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మతం కులం, ఆర్థికంగా ధనిక పేద అనే వర్గాలుగా విడదీసి ప్రజలను రెచ్చగొట్టి చిచ్చు పెట్టి పబ్బం గడుపుతుందన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి అనేక రకాల కల్లబెల్లి హామీలు ఇచ్చిందని, నేడు వాటిని విస్మరించిందన్నారు. అధికారంలోకి వచ్చాక ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని డిజిల్, పెట్రోల్, వంటగ్యాస్ నిత్యవసర సరుకుల ధరలను పెంచుతూ సామాన్య పేద, మధ్యతరగతి ప్రజలను నడ్డి విరుస్తుందని అన్నారు. వచ్చేసాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్ షరతులు లేకుండా మూడు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సభ్యులు బొమ్మినపల్లి అశోక్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి కొమురారెడ్డి, చాడ కొమురారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజనికర్‌రెడ్డి, అన్ని మండలాల అధ్యక్షులు కమలాపురం రమేష్, చొల్లేటి మాధవరెడ్డి, కట్కూరి దేవేందర్‌రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్, బుర్ర దేవేందర్‌గౌడ్, మన్నెం ప్రకాష్‌రెడ్డి, ఎలగొండ ప్రవీణ్, పసునూరి వేణుగోపాల్, దుపాకి సంతోష్‌కుమార్, రాయపర్తి ఎంపిటిసి పర్నేము శ్రీలత- మల్లారెడ్డి, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు అల్లం రగునారాయణ, మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు, రాజిరెడ్డి సిటీ కాంగ్రెస్ నాయకులు ఓ.రాజు, పరకాల యూత్ కార్యదర్శి పసునూరి శ్రవణ, ఆత్మకూరు యూత్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, నాగరాజు, ఎల్లాపురం భారత్, గుజ్జ మహేష్, జెల్లా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నిచ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు

*పరకాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*


పరకాల మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ దామెర మొగిళి కూతురు శాలిని దేవేందర్ నిశ్చితార్థ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి పాడి కల్పనాదేవి ప్రతాప్‌రెడ్డిలు పాల్గొని ఆశీర్వదించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీను, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మేరుగు శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, పోరాండ్ల సంతోష్, నల్లెల్ల జ్యోతి, అనిల్‌కుమార్, అడప రాము, పసుల లావణ్య రమేష్, బండి రాణి, సదానందంగౌడ్, శనిగరపు రజిని నవీన్, మార్క ఉమాదేవి రగుపతిగౌడ్, చందుపట్ల సుజాత సాయి, తిరుపతిరెడ్డి, ఏకు రాజు, యూత్ అధ్యక్షులు మెలుగూరి శ్రీను, మునిగంటి విష్ణువర్ధన్, బండి రమేష్‌గౌడ్, బండి వెంకటేష్, నాయకులు, ఏకు రమేష్, చేరుపల్లి రాజేందర్, ఏకు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుషోలకు డీజే... వేడుకల్లో డీజే!

### డీజేల మోత.. ప్రజలకు రోత!

### నిద్ర రాదాయే... డీజే నిషేధించరాయే!!

*పరకాల- ప్రభాతవార్త*



వృత్తి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో డీజే ప్రతిష్ఠాత్మక ఫ్యాషన్‌గా మారిపోయింది. ప్రస్తుతం కొనసాగుతున్న రాజకీయ రోడ్ షోలలో డీజే తప్పనిసరి అయింది. తొలుత ఆయా పార్టీలు తమకు చెందిన పాటలను డీజేలతో పలకరించి హోరెత్తిస్తున్నారు. అలా సదరు నేత వచ్చి ప్రసంతగించేంత వరకు జనాలకు రోత తప్పడం లేదు. అలాగే వివాహాది వేడుకలలోనూ డీజే ప్రధాన భూమికగా మారింది. ఆ వేడుక జరిగే ఇంటి వద్ద మూడు రోజుల పాటు డీజే మోత ఆయా ప్రాంత వాసులకు రోత పుట్టిస్తోంది. అంతేకాకుండా కోడి కూత కంటే ముందే డీజే మోత మొదలవుతుంది. అర్ధరాత్రి దాటాక గానీ రోత ఆగదు. కూలి నాలీ పనులు చేసుకొని అలసిపోయి వచ్చిన కర్షకులు, కార్మికులకు, కంటి మీద కునుక్కో లేకుండా చేస్తున్నారని ఆయా ప్రాంతవాసులు విసుక్కుంటున్నారు. ఇవేకాకుండా కొన్ని ప్రధాన కార్యక్రమాల సమయంలో ఏడా కిలో మీటర్ దూరం వరకు నలు వైపులా ప్రధాన రహదారుల వెంట లౌడ్ స్పీకర్లు పెట్టి ఉదయం సూర్యోదానికి ముందు నుంచే మోత ప్రారంభిస్తూ ఏ అర్ధరాత్రో బందు చేస్తున్నారని దాంతో ఇటు వ్యాపారులకు, ప్రజలకు ఇబ్బంది కరంగా పరిణమించిందని వాపోతున్నారు. సాధారణంగా మానవుల కర్ణభేరి 30 డేసిబుల్ శబ్దం కన్నా మించి భరించలేదని వైద్యులు చెబుతున్నారు. అలాంటిది డీజే సౌండ్ వల్ల భూమియే కంపిస్తుంటింది. అలాంటి పెండ్లి వేడుకల్లో డీజే సౌండ్ వల్ల పెండ్లి కుమారులు మరణించిన సంఘటనలు ఉన్నాయి. అయినా డీజేను ఎందుకు నిషేధించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. వెనుకట బాజా భజంత్రీల మధ్య సాధారణంగా వేడుకలు జరుపుకునే వారమని వృద్ధులు చెబుతున్నారు.

## బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

*పరకాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*




బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని బూత్ కమిటీ కార్యకర్తలకు, శక్తి కేంద్ర ఇంచార్జిలకు బిజెపి రాష్ట్ర నేత మాజీ ఎమ్మెల్యేలు మొలుగూరి బిక్షపతి సూచించారు. బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజాగోస- బిజెపి బరోసా యాత్ర స్ట్రీట్ కార్నర్ సమావేశం 4043 బూత్ శక్తి కేంద్రాల ఇంచార్జి ఆర్‌పి.జయంత్‌లాల్ అధ్యక్షతన స్థానిక కూరగాయల మార్కెట్ శక్తి స్థల్‌వద్ద సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోడి అధికారం చేపట్టి రెండు పర్యాయాలు దేశ ప్రజలకు సువరిపాలన అందిస్తూ అనేక సంక్షేమ ఫలాలు అందుస్తున్నారని అన్నారు. ప్రధాని పరిపాలనకు నిదర్శనం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఏకధాటిగా అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నాడనడానికి నిదర్శనమన్నారు. గత ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు రెండో సారి తిరిగి పట్టం కట్టారన్నారు. దేశ ప్రధాని నిబద్ధతకు ఇటీవల జరిగిన రష్యా ఉక్రెయిన్ దేశాలు యుద్ధ చేస్తున్న సయమంలో ఆయా దేశాలలో భారత ప్రజలు విద్యార్థులు భయాందోళనకు గురైనప్పుడు రెండు దేశాలతో సంప్రదించి యుద్ధాన్ని ఆపి మన దేశ ప్రజలతో పాటు పొరుగు దేశం అయినా పాకిస్తాన్ వాసులను మన జాతీయ జెండా పట్టుకొని సురక్షితంగా తీసుకువచ్చిన ఘనత మోదీదన్నారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన 20 దేశాలకు అధ్యక్షులుగా ఎన్నిక కావడం భారత దేశ ప్రతిష్ఠను కీర్తి పతకాన్ని నిలిపిందని తెలిపారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గతంలో హుజురాబాద్ ఎన్నికల్లో ఒక ఓటుకు పదివేల రూపాయలు ఇచ్చి దళితులందరికీ దళితబంధు 10లక్షలు ఇప్పించారని పేర్కొన్నారు. అయినా టీఆర్ఎస్ అభ్యర్థి ఓటమి చెందిన, బిజెపి అభ్యర్థి మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను హుజురాబాద్ ప్రజలు అత్యధిక మెజార్టీలో గెలపించారని చెప్పారు. వచ్చే ఎన్నికలలో పరకాల నియోజకవర్గంలోని ఓటర్లకు ఓటుకు పదివేల రూపాయలు ఇచ్చి దళితులకు అందరికీ పది లక్షలు ఇచ్చి ఓటు అడగాలని సవాలు విసిరారు. ఒకొక్కరికి రూ.10లక్షలు ఇవ్వకుండా దళిత వాడలకు వచ్చి ఓట్లు అడిగే నైతిక హక్కుల ఏదన్నారు. అనంతరం భద్రాది కొత్తగూడెం అసెంబ్లీ ప్రభారి దేవునూరి మేఘనాథ్, హుస్నాబాద్ పాలక్ డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, పరకాల పట్టణ ఇంచార్జి మేకల రాజవీరు, సీనియర్ నాయకులు వెంకటస్వామి ప్రసంగించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, ఓబీసీ ఉపాధ్యక్షుడు బాసాని సోమరాజు, బూత్ అధ్యక్షులు వెనిశెట్టి రాజేష్, వెల్దండి మేమంత్, సీనియర్ నాయకులు మారేడుకొండ భాస్కరచారి, పరకాల మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, మాజీ వార్డు సభ్యులు మామిళ్లపెల్లి సారంగపాణి, పిట్ట వీరస్వామి, పైండ్ల రంజిత్, మెంతుల సురేష్, చెరపల్లి సునీల్, బలబద్ర రాజు, మారటి నర్సింగ్, మంద రామేశ్వర్, అల్లె నరేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఊసే లేని నిరుద్యోగ భృతి !

### నిరాశ పరుస్తున్న 57 ఏళ్ల ఆసరా!

### దిశా నిర్దేశం లేని రూ3లక్షలు!

*పరకాల- ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన నూతన బడ్జెట్ (2023-24)లో ఆశవాహులకు నిరాశే మిగిలింది., ఎన్నడో ఎన్నికల హామీగా ప్రకటించిన వరాలు శావంగానే పరిణమిస్తున్నాయని పరకాల ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగిన దాకా ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగానూ మిగిలిన వారికి వయోపరిమితి దాటిపోయింది. రోజు ఏదో కూలి పనిచేసుకుంటూ దినసరి కూలీలుగా దుర్భరంగా గడుపుతున్నారు. అలాంటి తరుణంలో చీకటిలో వేగుచుక్కలా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన నిరుద్యోగ భృతి అనే హామీ ఎండిపోతున్న మానుకు చిగురింప చేసేలా ఆసలు రగిల్చింది. ఎనిమిదేళ్ల పాలనలో ఇకనైనా రాధా అన్న ఆశతో ఇన్నాళ్లుగా నిరుద్యోగులు నిరీక్షిస్తున్నారు. పరకాల ప్రాంతానికి చెందిన వయోపరిమితి దాటిన నిరుద్యోగులు చాలా మంది వ్యవసాయ కూలీలుగా, హోటళ్లలో దినసరి వేతనంతో బతికీడుస్తున్నారు. మరికొందరు మేస్త్రీలతో కలిసి భవన నిర్మాణ పనులకు వెళ్తున్నారు. ఒక రోజు పని దొరికితే మరో రోజు కూడా ఉంటుందనే గ్యారెంటీ లేని బతుకులు వీరివి. ఇదిలా ఉండగా చాలా విద్యావంతులైన నిరుద్యోగుల వయసు 57 ఎండ్లు దాటిన వారికి ఆసరా పింఛన్ మంజూరు చేస్తామనడంతో పరకాల ప్రాంతంలో చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. ఏడాది దాటినా ఇప్పటికీ ఆసరా లేదు. ఆ పింఛన్ అయినా వస్తుందన్న ఆశతో నిరుద్యోగులు ప్రభుత్వం ప్రకటించిన 3016 రూపాయలకు బదులుగా ఆసరా పింఛన్ అయినా వస్తుందని ఆశపడ్డారు. ఇప్పటి వరకు పరకాల పట్టణానికి ఒక డబల్‌బెడ్‌రూమ్ ఇల్లు కూడా మంజూరు కాకపోవడం గమనార్హం నీడలేని నిరాశ్రయులు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని ఆక్రమిస్తున్నారు. వారు తమకు న్యాయం చేయాలని వివిధ రకాలుగా ఉద్యమంతో డిమాండ్ చేస్తున్నారు. అలాగే జాగా ఉన్న నిరుపేదలు దినసరి కూలీతో ఇల్లు న్మించుకునే స్తోమత లేక నీడ కోసం అలమటిస్తున్నారు. జాగా ఉంటే తొలుత రూ.ఐదు లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. డబుల్‌బెడ్ రూమ్‌ల ద్వారా భారం పడుతుందని భావించిన ప్రభుత్వం దానిని రూ.3తగ్గించింది. కాగా ఈసారి బెడ్జెట్లో దిశా నిర్దేశం లేని జాగా ఉంటే రూ.3లక్షల హామీ పట్ల స్పష్టత లేకపోవడంతో ఆశావాహులు హతాశులవుతున్నారు. హామీలు అమలు చేసే సమయానికి ఎన్నికలు వస్తాయోమోనని వాపోతున్నారు. హామీలు, అమలు చేసే సమయానికి ఎన్నికలు వస్తాయోమోనని వాపోతున్నారు. కాగా ఎన్నికల కంటే ముందుగానే హామీల అమలుకు శ్రీకారం చుట్టి సంక్షేమానికి పాటుపడుతున్నారని పరకాల, ప్రాంతవాసులు కోరుతున్నారు.

# కరెంట్ ఉత్పత్తి, కొనుగోలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## రాష్ట్రంలో దివాళ దిశగా విద్యుత్ పంపిణీ సంస్థలు..! – వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** కేసీఆర్ మిస్ మేనేజ్మెంట్ కారణంతో రాష్ట్రంలో దివాళ దిశగా విద్యుత్ పంపిణీ సంస్థలు చేరుకున్నాయని వైఎస్ఆర్ టీపీ చీఫ్ షర్మిల ఆరోపించారు. జనగామ జిల్లా అమ్మాపూర్, వెల్దండ, బచ్చన్నపేట మండలంలోని కొడ్వటూరు, కేసిరెడ్డిపల్లి మీదుగా సాగనున్న ప్రజాప్రస్థానం కార్యక్రమంలో షర్మిల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా కూడా ఐదుగంటలు కరెంట్ అందడం లేదని, 24గంటలు కరెంట్ ఇస్తున్నాం అని కేసీఆర్ ఊదరగొడుతున్నారు కానీ రైతుల ఫోన్లకు ఎందుకు మేసేజ్‌లు వస్తున్నాయని అన్నారు. రైతులు పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారన్నారు. కేసీఆర్ ఇలాకా గజ్వేల్‌లో కూడా 24గంటల కరెంటు లేదని ఆరోపించారు. కరెంట్ కోతలపై ఇంతవరకు ప్రభుత్వం నోరువిప్పడం లేదని, పచ్చి అబద్దాలు, గోబెల్స్ ప్రచారం తప్ప అని విమర్శించారు. మనది కరెంట్ సర్ప్లస్ స్టేట్ అని చెప్పుతున్న కేసీఆర్ మొత్తం కరెంట్ వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు. విచ్చలవిడిగా విద్యుత్‌ను వాడి పవర్ డిస్ట్రిబ్యూటరీ కంపెనీలను దివాళా తీయించాడని, విద్యుత్ వాడకం విషయంలో మిస్ మేనేజ్మెంట్ ఎక్కువన్నారు. ఒక కాళేశ్వరం ప్రాజెక్టుకోసమే ఐదువేల కోట్లు కరెంటు బిల్లులు కట్టాల్సి ఉందని ఆరోపించారు. ఒక సీజన్‌లో 50వేలు మరొక సీజన్‌లో 70వేల ఎకరాలకు ఇచ్చిన సాగునీరుకోసం వేలకోట్ల కరెంటు బిల్లులు ఎలా అని ప్రశ్నించారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ కంనెనీలను దివాళా తీయించాడని, ఎన్పీడీసీఎల్ నష్టాలు 19వేల కోట్లు అయితే ఎస్పీడీసీఎల్ 21వేల కోట్లు నష్టం అని తెలిపారు. ఈరోజువరకు తీసుకుంటే ఈ నష్టం 50వేల కోట్లు దాటిందన్నారు. సర్కార్ ఇవ్వాల్సిన బాకీలు చెల్లించడంలేదుకానీ ఈనష్టాలలో 16వేల కోట్లు కరెంటు బిల్లుల రూపంలో వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. 2014వరకు కేవలం 9వేలకోట్ల నష్టాలు మాత్రమే ఉన్నాయని కేసీఆర్ సీఎం అయ్యాక 43వేల కోట్ల నష్టాలు ఎలా వచ్చాయని దీనిని దివాళా తీయడం అనరా.. మిస్ మేనేజ్మెంట్ అనరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఒక కరెంట్ కొనే పరిస్థితి లేదని, రానున్న రోజుల్లో డొమెస్టిక్ వాడకంపై కూడా కోతలు విధిస్తారన్నారు. అసలు కేసీఆర్‌కు విద్యుత్ అంశంపై ఏమాత్రం అవగాహన లేదని విమర్శించారు. మన అవసరాలకు మనమే ఎందుకు ఉత్పత్తి చేసుకోలేకపోతున్నామని ప్రశ్నించారు. 12రూపాయలు యూనిట్‌కి పెట్టి కొనాల్సిందేనా అన్నారు. మనం ఉత్పత్తి చేస్తే నాలుగు రూపాయలతో పోయేది మూడింతలు ఎక్కువ ఖర్చుపెడుతున్నారని, పవర్ తక్కువ డిస్ట్రిబ్యూటర్ లైన్స్ మాత్రం ఎక్కువ.. నీళ్లు లేవుకానీ పైపులు వేసుకుని కూర్చున్నట్లు ఉంది కేసీఆర్ పద్దతి అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సంపాదనను అనవసర ఖర్చులకు తగలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# వైభవంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

## ప్రతిష్టామహోత్సవంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే

**ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఒడ వాడలో అభయాంజనేయ స్వామి, గణపతి, సంతాన నాగేంద్రస్వామివార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఉ. 11.4 ని॥ వేధమంత్రోశ్చరణల నడము అంగరంగ వైభవంగా జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ భక్తులు నామస్మరణలు చేస్తుండగా విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ నెల 10వ తేదీ శుక్రవారం నుంచి ప్రతిష్టాచార్యులు బ్రహ్మశ్రీ గిరిధర శర్మ, సిద్దాంతి , పురోహితుల బృంధంచే శుక్రవారం అఖండ దీపారాధన, గణపతి పూజ ,పుణ్యాహావచనం, గ్రామ దేవతల ఆహ్వానం, శక్తి బంధన, గో పూజ, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్టాపన, లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. శనివారం గణపతి పూజ, మండప పూజ, గణపతి హోమం, ఆంజనేయస్వామి మూల మంత్రం హోమం, విగ్రహాలకు ధాన్యాదివాసం, పుష్పాదివాసం, నిర్వహించారు. ఆదివారం 11.4. నిమిషాలకు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి వర్యులు, అజ్మీర చందూలాల్ కుమారుడు, ములుగు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డా. ప్రహ్లాద్, ములుగు ఎమ్మెల్యే సీతక్కలు హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి వారి కృపా కటాక్షంతో గ్రామం, రాష్టం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం పురోహితులు సకల గ్రహ దోషాలు పోయి గ్రామంలోని భక్తులందరికీ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు నిత్యం సంతోషంగా, పాడి పంటలతో, సిరిసందపలతో,భోగ భాగ్యాలు, అష్టైశ్వర్య ఆయరోరాగ్యోలతో విలసిల్లాలని ఆ అభయాంజనేయస్వామివారి ఆశీర్వాదం అందరిపై ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యమ్రకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మమల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న, చిట మట రగు, ఎంపిటీసీలు అల్లి సుమలత శ్రీనివాస్, కుమ్మరి స్వప్న చంద్రబాబు, గుడ్ల శ్రీలత దేవేంధర్, భరత్, ఆలయ కమిటీ సభ్యులు అంబరికాని సమ్మయ్య, బోట రమణయ్య, అంగాల వీరన్న, అంబరి కాని కృష్ణ, కందకట్ల రమేష్, చెన్న రాంబాబు గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# రాష్టంలో కుటుంబ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

## రాష్టను కెసిఆర్ కుటుంబం దోచుకుని దాచుకుంటుంది

## నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు దోచుకుంటున్నారు

## రాష్టంలో కబ్జాకు గురి కాని మండలం లేకుండా పోయింది

## కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మరళీధర్ రావు

**వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 12:** పన్నెండు వందల అమరవీరుల ఆత్మ బలిదానాలతో అవిర్భవించిన రాష్టంలో బంగారు తెలంగాణ పేరుతో రాష్టంలో కల్వకుంట్ల కుటుంబం దోచుకుని దాచుకుంటుంటే నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు దోచుకుంటున్నారని కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు కొండా సురేఖ మరళీధర్ రావు అన్నారు. ఆదివారం వరంగల్ తూర్పులోని 24వ డివిజన్ కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో ఆద్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు ప్రారంభించిన హత్ సే హాత్ జోడో యాత్రను నాలుగోరోజులో భాగంగా స్తానికి డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి మట్టెవాడ, మండిబజార్, వేణురావు కాలనీలల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ వరంగల్ తూర్పు ఎమెమల్యే, రాష్ట ప్రభుత్వం వైఫల్యాలను వివిరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మీడియాతో మాట్లాడుతూ గతంలో కొండా దంపతులు చేసిందే అభివృద్ధి అని తూర్పులో ఎమ్మెల్యే నరెందర్ చేసిన అభివృద్ధి ఎం లేదని అన్నారు. అనుచరులతో కలిసి కబ్జాలకు పాల్పడడం తప్పా నాలుగు సంవత్సరాల్లో కొత్తగా తూర్పులో జరిగిన అబివృద్ధి లేదని బొందల రోడ్లు. నిండిన మురికి కాలువలు. డస్ట్ బిన్నులు లేక రోడ్ల పక్కకు పడేస్తున్న చెత్త చూస్తుంటే తూర్పు ప్రజలపై వరంగల్ ఎమ్మెల్యేకు ఎంత చిత్త శుద్దీ ఉందో అర్థం అవుతుందని అన్నారు. అభివృద్ధిపై ప్రశ్నించిన అధికార పార్టీ నాయకులపై, ప్రతి పక్షనాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తూ ఆస్తులు పెంచుకోవడమే సరిపోయిందని ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తూర్పును నాశనం చేశాడని అన్నారు. ప్రతిపక్ష నాయకులపై భయబ్రాంతులకు గురి చేసి పార్టీలోకి చేర్చుకున్నాడని ఎన్నికల వరకు అందరూ తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. కొండా దంపతులు అంటేనే తూర్పు ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అభామానులకు ఓ నమ్మకం ఉందని ఎవరికి భయపదాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ గూటికి రావాలనకునే నాయకులు కార్యకర్తలు నిర్భయంగా రావచ్చని కోండా దంపతులు ఎల్ల వేళలా ఆదుకుంటారని. కంటికి రెప్పలా కాపాడుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిప్ప వెంకటేశ్వర్లు, మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, దామెర సర్వేశం, బండి సుధాకర్, మంతెన సునీత, శ్రీలత, కవిత డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బొడ్రాయి గ్రామదేవతకు ఎంపి కవిత పూజలు

## బొనం చెల్లించిన ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి

## ఘనంగా బొడ్రాయి తిరుగువారం వేడుకలు



**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** గతవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో కన్నులపండుగగా భక్తిశ్రద్ధలతో జరిగిన బొడ్రాయి గ్రామదేవత విగ్రహపునప్రతిష్ట వేడుకల్లో భాగంగా ఆదివారం తిరుగువారాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత బొడ్రాయి గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్‌శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి సతీమణి పాల్వాయి సౌజన్యలతో కలసి భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు బొనాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్‌పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో రైతులకు గుండెకోత

## చేతికి వచ్చిన పంట ఎండి పోతుంది ..

## రైతులకు 24 గంటల కరెంటు ఏమైంది కేసిఆర్

## రేపటి కిసాన్ కాంగ్రెస్ సబ్ స్టేషన్ ఎదుట చేపట్టే ధర్నాకు పెద్ద ఎత్తున తరలిరావాలి

## కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు రూరల్, ప్రభాతవార్త :** ములుగు మండలం రామచంద్రపూర్ గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి మరియు ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ .. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో నీరు లేక మోడు వారితే ఆ రైతన్నల మనోవేదన వర్ణనాతీతంగా ఉంటుందని, తెలంగాణలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదన్నారు. రాష్ట్రంలో చేసే పనుల కంటే కేసిఆర్ చెప్పే గొప్పలే ఎక్కువగా ఉంటాయని, ఈ కరెంటు కోతలు 24 గంటల విద్యుత్ విషయంలో మరోసారి రుజువైందని ఎద్దేవా చేశారు. ప్రజలపై కరెంటు చార్జీల రూపంలో రూ.16 వేల కోట్ల భారం వేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. పంటలు పండే సమయంలో కరెంటు కట్ చేస్తున్నారని సీతక్క మండిపడ్డారు. నాణ్యమైన కరెంటు అందించి రైతులను ఆదుకోవాలని, రేపు కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో సబ్ స్టేషన్ ఎదుట చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తరలిరావాలని సీతక్క ప్రజలకు, రైతులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అద్యక్షుడు ఎం.డీ.ఛాంద్‌పాషా, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కరివేద రాజీరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మూల రవీందర్, సాదం సాంబయ్య, హట్కర్ స్వామి, పోరిక ప్రమీల, వేములపల్లి స్వామి, గుగులోత్ కరణ్‌సింగ్, కాసుల వెంకటేశ్వర్లు, గూడూరు లలితవీరారెడ్డి, రాయికంటి కుమారస్వామి, అజ్మీరా మోహన్, బేతి రాజిరెడ్డి, కడికొండ శ్రవణ్, గొర్రె సుధాకర్, కోరుకొప్పుల గోపాలస్వామి, అజ్మీరా జగ్గు, బొద్దుల మార్కొండేయ, రుద్రాదపు ప్రభాకర్, వెంకటేశ్వర్లు,గవస్కర్, సాధం వెంకన్న, భూక్యా విలేందర్, నంద రవి, క్రాంతి, తుమ్మ జయరెడ్డి, కత్రోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):

ఈ నెల 13వ తేదీ సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు డీఆర్వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. పోడు పట్టాలు జారీ ప్రక్రియకు సంబంధించి జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీ సమావేశం నిర్వహిస్తున్న కారణంగా సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజలు ప్రజావాణి రదునద విషయాన్ని గమనించి ధరఖాస్తులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావొద్దని, అధికారులు అందుబాటులో ఉండరని ఆయన సూచించారు.

## గిరిజన గ్రామాల్లో నిత్యావసరాలు పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం హనుమాన్‌బస్తీ మిత్ర మండలి సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల గ్రామాల్లో నిత్యావసరాలు, బియ్యం పంపిణీ చేశారు. మజ్జి శ్రీకాంత్, యండా రాంబాబు, హఫీజ్, సాంగు సాయికృష్ణ, పాకా ప్రసాద్, వేణు, రాజేష్, రాకేష్, జుజూరి శ్రీకాంత్, మార్నెట్ రాంశంకర్, మోసిన్, యూసుఫ్, ఉండం భద్రయ్య, ధరావత్ సురేష్‌ల ఆధ్వర్యంలో రాంపురం, పూసుగూడెం గ్రామాల్లో సుమారు 50 కుటుంబాలకు 25 కేజీల చొప్పున బియ్యం, నిత్యావసరాలు అందించారు.




ముఖ్య అతిథులుగా సబ్ రిజిస్ట్రార్ కిషోర్‌రెడినడ, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పూర్ణచంద్రరావులు పాల్గొని వీటిని అందించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎంపీపీ

చుంచుపల్లి, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):

మండలంలోని బాదావత్‌తండా ఎన్‌కేనగర్ పంచాయతీకి చెందిన టీచర్ సీత విద్యాసాగర్ కుమార్తె శృతిసాగర్, ప్రదీప్ వివాహ వేడుక ఆదివారం జరిగింది. ఈ వేడుకలో ఎంపీపీ బాదావత్ శాంతి - సీతారాం దంపతులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# సింగరేణిని ప్రైవేటీకరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయి

**- రుద్రంపూర్**

**అమరవీరుల స్థూపానికి నివాళి**

కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర కొంగుబంగారం అయిన సింగరేణి బొగ్గుగనులను ప్రైవేటీకరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పన్నుతున్న కుట్రలను నిరసిస్తూ ఆదివారం రాత్రి రుద్రంపూర్‌లోని అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం సీఈఆర్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్‌లు పాల్గొని ప్రసంగించారు. ఉపాధికి వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి సింగరేణి పునాది అని సింగరేణిని ప్రైవేటీకరించడం అంటే ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నాగేశ్వరరావు, మణిరాంసింగ్, తోట వేణు తదితరులు పాల్గొన్నారు.



## చెవులుకుట్టు వేడుకలో పాల్గొన్న ఎడవల్లి

చుంచుపల్లి, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):



మండలంలోని పెనగడప పంచాయతీ మూలుగూడెంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు మావయ్య ముద్దంగుల గురుమూర్తి కుమార్తె జెశ్రీ చెవుల కుట్టు వేడుక ఆదివారం జరిగింది. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, కొప్పుల రమేష్, మన్నె శ్రీనివాస్, దుర్గారావు, మోహన్‌రావు, కొండల్, లక్ష్మన్, భూక్యా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఈ నెల 28న రాజధానిలో జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి

సారపాక, (ప్రభాతవార్త) :

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కావాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 28న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే పాదయాత్రలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జే.రమేష్ పిలుపునిచ్చారు. సారపాకలో ఆదివారం జరిగిన సీఐటీయూ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఏ.జే.రమేష్ పాల్గొని మాట్లాడుతూ .. ఈ నెల 12 నుండి 28 వరకు జరుగుతున్న సారపాక గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై పాదయాత్ర సాగుతుందని, దీని ముగింపు సభ హైదరాబాద్‌లో జరగనుందని, పాదయాత్రకు సంఘీభావంగా ఈ నెల 20వ తేదీన 10 కిలోమీటర్ల పాదయాత్ర ఉంటుందని పిలుపునిచ్చారు. కావున ఈ పాదయాత్రలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. అనంతరం పాదయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య, యాకోబ్ సురేష్, రోశమ్మ, వెంకటమ్మ, నాయుడు, ఏడుకొండలు పాల్గొన్నారు.



## ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూనే విలేఖరులు క్రియేటివిటీని పెంపొందించుకోవాలి

కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):




ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూనే పాత్రికేయులు క్రియేటివిటీ పెంపొందించుకోవాలని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సింగరేణి మహిళా కళాశాలలో నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహిత్య అకాడమీ చైర్మన్ గౌరీ శంకర్, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ ఘంటా చక్రపాణి, ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు బుచ్చన్న, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు, సింగరేణి డైరెక్టర్ (పా) బలరాం, జీఎం పర్సనల్ ఆనందరావులు పాలొనగని మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాత్రికేయులకు అన్ని అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. రాతియుగం నుంచి నేటి యుగం వరకు సప్తసముద్రాలు దాటిన విషయాన్ని తెలుసుకునే సమయంలో కూడా పాత్రికేయులు ఎంతో సమాచారాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నారని అన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న విలేఖరులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మేనేజర్ వెంకటేష్, పీఆర్వో వనజ, ఓఎస్డీ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



# సుకన్య సమృద్ధి యోజనను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త): పోస్టాఫీస్ ద్వారా అందించే సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ బి.రవికుమార్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో దేశ వ్యాప్తంగా సుకన్య సమృద్ధి ఖాతాల్లో భాగంగా తెలంగాణ పోస్టల్ సర్కిల్‌లో ఇప్పటి వరకు 34,384 అకౌంట్‌లు ఓపెన్ చేయడం జరిగిందని చెప్పారు. ఖమ్మం డివిజన్‌లోని ఖమ్మం, కొత్తగూడెంలో కలిపి మొత్తం 4266 ఖాతాలు ప్రారంభించారని, తెలంగాణ పోస్టల్ సర్కిల్‌లో ప్రథమస్థానంలో నిలిచిందని అన్నారు. స్కీం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణ సర్కిల్‌లో 8,,62,776 ఖాతాలు, ఈ ఏడాది 89,996 ఖాతాలు తెరిచారని, మన



ఖమ్మం డివిజన్‌లో ఈ ఏడాది ఇప్పటి వరకు 10,005 ఖాతాలు ప్రారంభించడం జరిగిందని అన్నారు. పదేళ్లలోపు బాలికలు సుకన్య సమృద్దిద ఖాతా ప్రారంభించవచ్చని, ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.250 గరిష్టంగా రూ.1.5 లక్షలు వరకు డిపాజిట్ చేసేందుకు అవకాశం ఉందని అన్నారు.

## రేవంత్ పాదయాత్రలో పాల్గొన్న ఎడవల్లి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):



హాత్‌సే హాత్ జోడో యాత్రలో పాదయాత్ర చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా కొత్తగూడెం కూడా రావాలని ఎడవల్లి విజ్ఞప్తి చేశారు. దానికి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చావా వీరయ్య చౌదరి, పైడిపల్లి మనోహర్, చారి, చంద్రగిరి సత్యనారాయణ, కొండం వెంకన్న గౌడ్, రాములు నాయక్, చావా లక్ష్మీ, నారాయణలు పాల్గొన్నారు.

## గని ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని పరామర్శించిన రజాక్

కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గనిలో శనివారం రాత్రి ప్రమాదం సంభవించింది. 33 రేస్‌లో 125 లెవెల్ సమీపంలో కంటిన్యూయస్ మైనర్ వదనద పెద్ది రవి అనే కార్మికుడు కేబుల్ లాగుతుండగా సైడ్ నుంచి బొగ్గుపెళ్ల నడుముపై పడి గాయపడటంతో సింగరేణి ప్రధాన వైద్యశాలలో తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అక్కడికి చేరుకొని రవిని పరామర్శించారు. మోహన్‌రెడ్డి, నిమ్మల రాజు, శ్రీనివాస్, వినయ్, ఈశ్వర్, రెహమాన్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై, రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసాద్‌పై ఫిర్యాదు

సుజాతనగర్, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):



అంబేద్కర్‌పై, ఆయన రాసిన రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవహేళనతో అవమానపరిచే విధంగా మాట్లాడిన హమారా ప్రసాద్‌పై రాజద్రోహం కేసు నమోదు చేయాలని బహుజన్ అంబేద్కర్ వాదుల ఆధ్వర్యంలో సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ... దేశ సమస్త జీవరాశికి మనుగడ కల్పిస్తూ అందరికీ స్వేచ్ఛ ఉండేలా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే, హమారా ప్రసాద్ లాంటి మనువాదులు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారని, వీరిపై ప్రభుత్వం దృష్టి సారించాలని, ఇలాంటి వాళ్లు మాటిమాటికీ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనతనే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి వెంకన్న, కాకటి బాబు, భూక్యా దస్రు, కోమారి హనుమంతరావు, సయ్యద్ బాబు, కేసుపాక వెంకటేశ్వర్లు, మురిపిటి కన్నయ్య, మంద చంటి, వేల్పుల రాజు, కత్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన రజాక్

కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త): స్థానిక రుద్రంపూర్‌లోని జయశంకర్ గ్రౌండ్‌లో బుడిపూడి అభిలాష్ క్రికెట్ మెమోరియల్ కప్ అభిలాష్ తల్లిదండ్రులు, మిత్రులు, ఆర్గనైజర్ ఆధ్వర్యంలో టోర్నమెం ట్ నిర్వహించడం జరుగుతుంది.



ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఆర్గనైజర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల రాజేశ్వరరావు, మోహన్‌రెడ్డినద, సత్తార్‌పాషా, వినయ్, ఈశ్వర్, శివ, తరుణ్ కుమార్, నిశాంత్, సోయల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా దంతవైద్య శిబిరం

సుజాతనగర్, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త): మండల కేంద్రమైన సుజాతనగర్‌లో యూనియన్ కొరమయ్య మల్టీ స్పెషాలిటీ దంతవైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంతవైద్యశాలను ఏర్పాటు చేశారు. టీపీసీసీ సభ్యుడు నాగా సీతారాములు పాల్గొని ప్రారంభించారు. డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో దంతవైద్య పరీక్షలు చేశ్శారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ శైలజను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలను విస్త్రతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు.






## వివాహ వేడుకలో పాల్గొన్న బీఎంఎస్ నాయకులు

కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):



మండలంలోని గౌతంపూర్‌లో ఏఐటీయూసీ కొత్తగూడెం బ్రాంచి సెక్రటరీ వీరస్వామి కుమారుడు వివాహం వేడుకలో బీఎంఎస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు మాధవ్ నాయక్, పవన్‌కుమార్, కృష్ణరెడినద, మొగిలిపాక రవి, కంగాల వెంకట్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):



మండలంలోని రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్‌లో బుడిపూడి అభిలాష్ క్రికెట్ మెమోరియల్ కప్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను సర్పంచ్ గుమ్మడి సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉమర్, ఎంపీటీసీ ఇళ్ల పరమేష్‌లు పాల్గొని తిలకించారు. ఏఐటీయూసీ నాయకులు సాంసన్, నిమనమల సాగర్, రాసపల్లి రాజేంద్ర ప్రసాద్, బుచ్చన్న, ఆదినారాయణ, నిమ్మల రాజేశ్వరరావు, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, మోహన్‌రెడ్డి, రవి, నిశాంత్, సోయల్, మహేష్, తరుణ్‌లు పాల్గొన్నారు.




## కిన్నెరసాని కాలువలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 12 - (ప్రభాతవార్త):



మండలంలోని గాజులగూడెం కిన్నెరసాని కాలువలో సుమారు 30 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తు తెలియని మగ వ్యక్తి స్నానానికి దిగి ప్రమాదశాత్తు కాలువలో పడి చనిపోయాడు. ఇతని వివరాల తెలిసిన వారు పాల్వంచ టౌన్ ఎస్సై నరేష్ 9440795315, ప్రవీణ్‌కుమార్ 7901146355 నంబర్లకు సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# ఆ ఇద్దరు తిట్టుకుంటున్నారు

## -తాజా, మాజీల సోషల్ మీడియా

## వార్‌పై తీవ్ర స్థాయిలో చర్చ



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో తాజా, మాజీ ఎమ్మెల్యేల మధ్య గత కొంత కాలంగా సాగుతున్న అంతర్యుద్ధం కాస్త ప్రచ్ఛన్న యుద్ధంగా పరిణమించింది. సోషల్ మీడియాను వేదికగా ఎంచుకుని ఇన్నాళ్లపాటు గులాబీ లేబుల్స్‌తో ఒకరిపై ఒకరు పరోక్షంగా విరుచుకుపడటం నిన్న మొన్నటి వరకు నియోజకవర్గంలో సాధారణ చర్చగానే కొనసాగింది. ఇది కాస్త ఇటీవల కాలంలో ముదిరి పాకాన పడ్డట్టు తాజా, మాజీలిద్దరు ఒకరిపై ఒకరు నేరుగానే తీవ్ర స్థాయిలో సోషల్ మీడియాను వేదికగా చేసుకుని పరుషపదజాలంతో విరుచుకుపడుతున్నారు. పొంగులేటి వర్గంలో కీలక నేతగా ఉన్న పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలతో పార్టీ మారడం తప్పనిసరి అయిన నేపథ్యంలో తాజా ఎమ్మెల్యే రేగా కాంతారావుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతన్నారు. పినపాక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి హోదాలో సోషల్ మీడియానే అస్త్రంగా ఎంచుకుని గడిచిన నాలుగేళ్లుగా మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పేరును, హోదాను ప్రస్తుతించకుండానే

అనేక సందర్భాల్లో అనేక ట్రోల్స్ చేయడం ద్వారా ఆయనే రాబోయ్యే తన ప్రత్యర్థిగా ప్రకటించేశారు. ఈ నేపథ్యంలో తాజా, మాజీలిద్దరు ఇన్నాళ్లపాటు ఒకే పార్టీ గూటి కింద పని చేస్తున్న కారణంగా పాయం ప్రస్తుత ఎమ్మెల్యే రేగాపై గట్టి విమర్శలేవి చేయలేదనే చెప్పాలి.

గత వారం రోజులుగా ఈ ఇద్దరి మధ్య సోషల్ మీడియా వార్ శృతిమించిన స్థాయికి చేరుకుంది. నేరుగా రేగాను టార్గెట్ చేస్తూ పాయం పెడుతున్న పోస్టులపై అదే స్థాయిలో మరికొంత మసాలా చేర్చి రేగా విరుచుకుపడుతున్నారు. ఇందులో భాగంగా లేబుల్స్ రంగును మార్చిన పాయం సోషల్ మీడియా టీం వైఎస్ఆర్ టీపీ జెండా రంగును పోలిన లేబుల్స్ వాడుతూ రేగా పోస్టులు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంజూరైన నిధులు, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి రేగా చేస్తున్న పోస్టులన్ని సొల్లు కబుర్లంటూ పాయం పెట్టిన పోస్టులు ఇద్దరి మధ్య నేరుగా జరగబోయే యుద్ధానికి తెరలేపినట్లు అయింది. సొల్లు కబుర్లు చెబుతూ కాలం వెల్లబుచ్చే ప్రజాప్రతినిధికి ముహూర్తం ఖరారైదంటూ, అక్రమ సంపాదనే ధ్యేయంగా అమ్ముడు పోతూ ప్రజలను అవమానిస్తూ బ్రతికే నాయకుడికి రోజులు దగ్గర పడ్డాయంటూ పాయం పెట్టిన పోస్టులతో మొదలైన ప్రచ్ఛన్న యుద్ధం పినపాక నియోజకవర్గంలో పెద్ద




చర్చకు తెరలేపాయి. బినామీలను అడ్డం పెట్టుకుని 500 ఎకరాలు కొల్లగొట్టేందుకు రేగా ప్రయత్నిస్తున్నారంటూ శనివారం పాయం పెట్టిన పోస్టులతో రేగిన దుమారం పినపాక రాజకీయాల్లో కొత్త వేడిని సృష్టిస్తున్నాయి. అతిత్వరలో అధికారం అడ్డంపెట్టుకుని 500 ఎకరాలు పోడు భూమి కబ్జాచేసిన నాయకుడి బండారం బయటపెడుతామంటూ పాయం పెడుతున్న సోషల్ మీడియా పోస్టుతో రేగా ధీటుగా స్పందించారు. పాత అలవాటుతోనే బినామీల గురించి మాట్లాడుతున్నారని, ప్రభుత్వ భూములు అమ్ముకున్న చరిత్ర గతంలోనే ప్రెస్ ముందు బయట పెట్టానని, చచ్చిన పామును ఇంకా ఏం చెంప్పాలని ఆదివారం సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు ఇద్దరి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమన్న రీతిన రాజకీయ చిచ్చు రగిల్చింది. తనపై చేసిన



వ్యాఖ్యలు, తప్పులం చూపించే దమ్ము నీకు ఉందా ? పాయం అంటూ నేరుగా పాయంను ప్రశ్నించిన రేగా పోస్టుకు అదేస్థాయిలో పాయం స్పందించడం తాజా రాజకీయాల్లో ప్రధాన అంశంగా పేర్కొనవచ్చు. తప్పు ఒప్పుల గురించి నువ్వే మాట్లాడాలి దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉంది నీ పరిస్థితి రేగా అంటూ పాయం చేసిన పోస్టు ఇద్దరి మధ్య యుద్ధ వాతావరణం రేకెత్తించింది. తాను ఎవరినో దొంగ అంటే భుజాలు ఎందుకు తడుముకుంటున్నావు అంటూ పాయం పోస్టు చేశారు. మీడియాతో నేరుగా మాట్లాడని ఇద్దరు సోషల్ మీడియానే వేదికగా చేసుకుని ఒకరిపై ఒకరు సంధించుకుంటున్న బాణాలతో పెద్దగా ఒరిగేది ఏమీ ఉండని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నిజంగా ఇద్దరు తమ నిజాయితీని నిరూపించుకునేందుకు మీడియా ముందుకు రావాలి తప్ప సోషల్ మీడియాతో చాటుమాటుగా చేసుకుంటున్న విమర్శలు ప్రజలను మభ్యపెట్టడమే అవుతుందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు.

# అరుణ్ సాగర్ పురస్కారాల ప్రధానోత్సవం

## -సభకు హాజరై ప్రముఖులు





**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని వీరభద్రాఫంక్షన్‌హాల్‌లో అరుణ్‌సాగర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అరుణ్‌సాగర్ పురస్కారాల ప్రధానోత్సవ సభ జరిగింది. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో అరుణ్‌సాగర్ జీవన సాఫల్య పురస్కరంను సీనియర్ పాత్రికేయులు రామచంద్రమూర్తి, అరుణ్‌సాగర్ విశిష్ట సాహితీ పురస్కారమును ప్రముఖ కవయిత్రి, రచయిత కుప్పిలి పద్మకు



అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ .. రచయితగా, కవిగా, జర్నలిస్టుగా అరుణసాగర్ శైలిని ప్రశంసించారు. జర్నలిజంలో



అరుణ్‌సాగర్ నూతన వరవడిని సృష్టించారని తెలిపారు. అరుణ్‌సాగర్ మన మధ్య లేని లోటు తీరనిది అని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ .. అరుణ్‌సాగర్ చేసిన రచనలు అద్భుతం అని ప్రశంసించారు. సమాజ హితం కోరే ఎన్నో కథనాలు వెలువరించారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ .. జర్నలిజం విలువ లను పెంపొందించడంలో అరుణ్‌సాగర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమన్నారు. ప్రముఖ వాగ్గేయకారులు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాట్లాడుతూ .. తెలంగాణ జర్నలిస్టు చరిత్రలో అరుణ్‌సాగర్ చిరస్మరణీయుడుగా గుర్తుండిపోతారని అన్నారు. టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ గంట చక్రపాణి మాట్లాడుతూ .. అరుణ్‌సాగర్ రచనలు ఎప్పుడు మనసును తట్టిలేపే విధంగా ఉన్నాయని వెల్లడించారు. తన రచనల్లో ఎల్లప్పుడూ పేదోడి పైనే ఆలోచన ఉండేదని తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రచనలు సాగేవని వెల్లడించారు. అదేవిదంగా ఆంధ్రజ్యోతి సంపాదకులు కే.శ్రీనివాస్, సాక్షి పత్రిక సంపాదకులు వర్ధెల్లి మురళి అరుణ్‌సాగర్ పత్రిక రంగానికి చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌సాగర్ ట్రస్ట్ సభ్యులు జగన్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# రేపటి నుండి భద్రాద్రిలో రేవంత్ హాత్ సే హాత్ జోడో యాత్ర

## -పాదయాత్ర విజయవంతానికి సిద్ధమవుతున్న కాంగ్రెస్ శ్రేణులు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి తలపెట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర రేపటి నుండి భద్రాచలం డివిజన్‌లో కొనసాగనుంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఈ పాదయాత్రను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయడానికి సమయత్తమవుతున్నారు. ఈ జోడోయాత్రలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో పాటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఏఐసీసీ నాయకులు, డీసీసీ అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య పాల్గొన్ననున్నారు. అయితే జిల్లాలో పర్యటిస్తున్న రేవంత్‌రెడ్డిని భద్రాచలం డివిజన్ టీడీపీ నాయకులు, ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి భద్రాచలంలో జరిగే హాత్ సే హాత్ జోడో యాత్రకు తమ మద్దతు తెలుతున్నట్లు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్‌కుమార్, ప్రముఖ సంఘ సేవకులు లయన్ గాదె మాధవరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుంచాల రాజారాం, ఎస్కె అజీం, సింగిల్ విండో డైరెక్టర్ గంట సునీతరామారావు, తాళ్ళూరి చిట్టిబాబు, కోనేర గౌతమి, చుక్కమ్మలు ఉన్నారు.






## అగ్ని ప్రమాద బాధితుడికి పౌర సమితి వితరణ



చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన ఇర్పా ప్రశాంత్ ఇళ్ళు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు పౌర సమితి సభ్యులు ముందుకు వచ్చారు. ఆదివారం ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ పోల్స్ వితరణగా అందజేశారు. వీటి విలువ సుమారు రూ.8వేల ఉంటుందని వివరించారు. వితరణ అందజేసిన వారిలో వారిలో పౌర సమితి సభ్యులు చింతా వెంకట నాగేంద్రబాబు, మీసాల శ్రీను, మీసాల సంతోష్, ఇరసవడ్ల రాము, బండారు భరణి, గూడూరు సాయి, అలవాల మురళి తదితరులు పాల్గొన్నారు.

-ఫారెస్టు సిబ్బంది వితరణ



ఇర్పా ప్రశాంత్ కుటుంబానికి ఆదివారం అటవీ శాఖ సిబ్బంది వితరణ అందజేశారు. 25 కేజీల బియ్యం, కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్వో బాలకృష్ణ, ఎఫ్ఎస్వో సంతోష్, ఎఫ్బీవో లక్ష్మణ్‌ప్రసాద్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ భాస్కర్ సర్పంచ్ యలకం నరేంద్ర, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజేపీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వలపై విస్తృత ప్రచారం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



రాష్ట్రంలోని 11 వేల శక్తి కేంద్రాలలో జరిగే స్ట్రీట్ కార్నర్ సమావేశంలో భాగంగా భద్రాచలం పట్టణంలోని తాత గుడి సెంటర్ నందు శక్తి కేంద్ర ఇంచార్జ్ సూరత్ సుదర్శన్ అధ్యక్షతన ఆదివారం స్ట్రీట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి గడప గడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ దేశ రక్షణ ధర్మం కొరకు భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామోహన్, ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు కొంజర్ల ముక్తేశ్వరరావు, యాసారపు నాగమణి, మహిళా మోరాన ప్రధాన కార్యదర్శి రేపాక రఘుమాదేవీ, సీనియర్ నాయకులు సత్యనారాయణ, బిజేవైఎం జిల్లా నాయకులు ములిశెట్టి నిఖిల్ బిజేవైఎం మండల అద్యక్షులు అన్నం హరీష్, పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి**



చర్ల, ప్రభాతవార్త :

మిషన్ భగీరథ మంచినీటి పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ మండల సమావేశం విద్యాసాగర్ అధ్యక్షతన బిఎస్ రామయ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మిషన్ భగీరథ కార్మికులకు అరకొర వేతనాలతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని విమర్శించారు. కార్మికులందరికి పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్టర్‌లను తొలగించే ప్రభుత్వమే నేరుగా ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 8 గంటల పనివిధానాన్ని అమలు చేయాలని, పనికేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రవాణా ఖర్చులు అదనంగా ప్రభుత్వం చెల్లించాలని, మిషన్ భగీరథ కార్మికుల సమస్యలపై మొదటి నుండి సీఐటీయూ సమరశీల పోరాటాలు చేస్తుందని గుర్తుచేశారు. పోరాటం వల్లనే రూ.5వేలు ఉన్న కార్మిక వేతనాలు రూ.11,500లకు పెరిగాయని అన్నారు. కార్మికులందరై తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించుకోవాలని, ప్రభుత్వం మీద ఒత్తిడి చేయడం కోసమే ఇటీవల సీఐటీయూ జనవరి 31న ఎస్సీ కార్యాలయం ముందు ఫిబ్రవరి 7వ తేదీన హైద్రాబాద్‌లోని ఈఎస్‌సీ ఆఫీసు ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ధర్నా సందర్భంగా ప్రభుత్వం కొన్ని సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిందని, వాటి అమలు కోసం అన్ని మండలాల్లో మిషన్ భగీరథ కార్మికులు సమిష్టిగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు సోడి పృధ్వీ, సీఐటీయూ మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు కిషోర్, సాయి, ప్రశాంత్, నవీన్, అరుణ్‌బాబు, కణితి రాజేష్, కృష్ణప్రసాద్, సంతోష్, రవివర్మ, ఎం.సురేష్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం పరుమళించిన వేళ అమ్మలకు రక్తదానం

**-36వ సారి రక్తదానం చేసిన మదర్‌థెరిస్సాట్రస్ట్ సభ్యుడు వనమా నవీన్**



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మణుగూరు మండలానికి చెందిన గర్భిణీ మహిళ రేష్మా, చర్ల మండలానికి చెందిన గర్భిణీ మహిళ మిడియం జయలక్ష్మిలకు, అదేవిధంగా పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ కోసం రక్తపరిమాణం తక్కువగా ఉండడంతో వీరికి అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వైద్యులు గర్భిణీ స్త్రీల కుటుంబసభ్యులకు తెలిపారు. దీంతో సదరు కుటుంబసభ్యులు మదర్‌థెరిస్సా చారిటబుల్‌ట్రస్ట్‌ను ఆశ్రయించగా వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యులు వనమా నవీన్‌కుమార్ ద్వారా ఓ పాజిటివ్, సుమంత్ ద్వారా ఏ పాజిటివ్, కోమటిరెడ్డి చైతన్య ద్వారా ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణీ మహిళలను ఆదుకున్నారు. ఈ సందర్భంగా సదరు కుటుంబసభ్యులు రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది రక్తదాతలను అభినందించారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ .. ప్రతిరోజు సరైన సమయంలో రక్తం దొరకక అనేక మంది గర్భిణీ స్త్రీలు, వ్యాధిగ్రస్తులు మరణిస్తున్నారని, కావున యువత, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. అడిగిన వెంటనే స్పందించి 36వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న వనమా నవీన్‌కుమార్‌ను అభినందించారు.

## జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**-ముఖ్యమంత్రి హామీని తక్షణమే అమలు చేయాలి : సీపీయం**




భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గంలో నివాసం ఉంటూ జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారందరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీయం భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. సీపీయం భద్రాచలం పట్టణ విస్తృత సమావశ్రం ఎం.బీ.నర్సా రెడ్డి అధ్యక్షతన చంద్రరావు భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. టిఆర్ఎస్ ఆవిర్భావ సదస్సు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు ఇస్తామని ప్రకటించారని, రాష్ట్ర మంత్రి పదవిలో ఖమ్మం పట్టణంలో విలేకరులకు ఇంటి స్థలాలు ఇవ్వటానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా కథనాలు వస్తున్నాయని, కేవలం ఖమ్మం పట్టణానికే పరిమితం కాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టు వృత్తిని నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వాలని సీపీయం కోరుతుందని అన్నారు. 2017లోనే ముఖ్యమంత్రి ప్రకటన చేశారని, ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని, ఇప్పటికైనా కార్యరూపం దాల్చాలని కోరారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఉన్న గ్రామీణ , పట్టణ విలేకరులకు అందరికి ఇంట స్థలాలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పంపిణీ విషయంలో జప్యం చేయవద్దని, అలా జరిగితే జర్నలిస్టులందరితో కలిసి ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు. పీ.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యుడు డీ.సీతాలక్ష్మి, బి.కుసుమ, జ్యోతి, జీవనజ్యోతి, ఎన్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై బిఆర్ఎస్ నేతలు విస్తృత ప్రచారం



సారపాక, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ మరియు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేసే కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని విజయనగర్ కాలనీ, గాంధీనగర్ కాలనీలో పర్యటించి ప్రజలకు తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:*

ఈ నెల 18న మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మణుగూరు ఆర్టీసీ డిపో నుంచి కొండాయిగూడెం శివాలయానికి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయనున్నట్లు డిపోమేనేజర్ టి.స్వామి తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సురక్షాబస్టాండ్ నుంచి కొండాయిగూడెం శివాలయం వరకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేయడం జరుగుతుందని, ఈ సౌకర్యాన్ని భక్తులు ఉపయోగించుకొని ఆర్టీసీని ఆదరించాలని ఆయన కోరారు.

## ప్రజా సమస్యలకు బిఎస్‌పీ పోరాటం

*పినపాక, ప్రభాతవార్త :*



ప్రజా సమస్యలపై బిఎస్‌పీ నిత్యం పోరాటం చేస్తుందని పినపాక నియోజకవర్గ పార్టీ బాధ్యులు అలెం కోటి అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, సాక్షాత్తు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇప్పటివరకు పేద ప్రజలకు ఇవ్వలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూంలు ఇస్తుందని పేద ప్రజలు ఏండ్లుగా ఎదురుచూస్తున్నారని, అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓట్ల కోసం తిరిగే అర్హత లేదని హెచ్చరించారు. బిఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బిఎస్‌పీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు, అర్హులైన పోడురైతులకు పోడు భూముల పట్టాలు, నిరుద్యోగులకు నిరుధ్యోగ బృతి, నాణ్యమైన విద్య, ఉచిత వైద్యం వంటి సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా కృషి చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో పినపాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ వాగ్దానాలను నెరవేర్చుకుంటే ఎన్నికల సందర్భంగా ఆ పార్టీ నాయకులను ప్రశ్నించాలని బహుజన సమాజానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు జిల్లా ఈసీ మెంబర్ పాక వెంకటేశ్వర్లు, బీఎస్పీ సీనియర్ నాయకులు నల్లగట్ల రఘు, పినపాక మండల అధ్యక్షులు ఎం.ఏ విన్సెంట్ కొమరం సైదులు, ఉయికె గణేష్, పీ.నారాయణ, మడకం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

### నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దూసరి నేతాజీ

*చింతకాని ప్రభాతవార్త :*

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలో నేరడ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18,19,20 తేదీలలో నిర్వహించనున్న తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్షులు దూసరి నేతాజీ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో 41 ఏండ్లుగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అందులో భాగంగా ఈ ఏడాది కూడా 18వ తేదీ శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 20వ తేదీ వరకూ కబడ్డీ పోటీలు జరగనున్నట్టు తెలిపారు. అంతే కాకుండా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 40వేల రూపాయలు రెండవ బహుమతి 30వేల రూపాయలు, మూడవ బహుమతి 25వేల రూపాయలు, నాల్గవ బహుమతి 20వేల రూపాయలు, ఐదవ బహుమతి15వేల రూపాయలు,ఆరవ బహుమతి10వేల రూపాయలు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ క్రీడలకు ముఖ్య అతిథులుగా మధిర శాసనసభ సభ్యులు మల్లుభట్టి విక్రమార్క పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 7093900119, 9618581507, 9848395035 నంబర్లను సం ప్రదించాలని కోరారు.

# సేవా దృక్పథం లయన్స్ సొంతం

### -నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తాం
### -లయన్స్‌క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ గంటా రమేష్‌బాబు

*మణుగూరు రూరల్,ఫిబ్రవరి,12 ప్రభాతవార్త:*

సేవా దృక్పథం లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు సొంతమని,పేద ప్రజలకు సేవలందించడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు రీజియన్ చైర్‌పర్సన్ గంటా రమేష్‌బాబు అన్నారు. ఆదివారం మణుగూరు సిటైపు ఇల్లందు క్లబ్‌లో రీజియన్ చైర్మన్ ఆధ్వర్యంలో లైన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ గంటస్ రీజినల్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పినపాకమాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు హజరై మాట్లాడారు.. నిత్యం సమస్యలతో సతమతవుతున్న బాధితులకు, నిరుపేదలకు మేము న్నామంటూ లయన్స్‌క్లబ్ సేవలు ఆశాదీపంగా నిలుస్తున్నాయన్నారు. రెక్కాడితే డొక్కాడని ఎందరో నిరుపేదలను ఆదుకుంటూ..చేయూతనిస్తూ..భరోసా కల్పిస్తూ సామాజిక సేవ కార్యక్రమాలలో ఆదర్శంగా నిలుస్తున్నారని క్లబ్ చేస్తున్న సేవలను పాయం అభినందించారు. అనంతరం లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దండా రాధాకృష్ణ మాట్లాడుతూ.. పేదలకు సేవ చేయడంలో ఆనందం ఉందని..




సమాజ సేవ చేయాలనే సంకల్పంతోనే పలు కార్యక్రమాలు చేస్తున్నామని..పేదల సంతోషాన్ని పట్టించుకుంటేనే సమాజం బాగుంటుందన్నారు. బెస్ట్ క్లబ్ అధ్యక్షుడిగా అవార్డు రావడం తన భాధ్యతను మరింతగా పెంచుతుందన్నారు.( పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్,మల్టిపుల్ పొరెడ్డి,గోపాల్‌రెడ్డి,రీజియన్ చైర్మన్ గంటా రమేష్ చేతుల మీదుగా బెస్ట్ క్లబ్ అవార్డు అందుకున్నారు) లయన్స్‌క్లబ్ మణుగూరు వ్యవస్థాపకులు హరిబాబు సలహాలు,సూచనలతో పాటు లయన్స్ సభ్యుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వరద బాధితులకు అమ్మనాన్న వృద్ధాశ్రమంలో 10రోజులు పాటు భోజన వసతి కల్పించడం జరిగిందని అదేవిధంగా మణుగూరు జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు 41రోజుల పాటు అన్నదాన కార్యక్రమం,ఇండ్లు కాలిపోయిన వారికి ఆపన్నహస్తం,200మంది విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం, అంతే కాకుండా రూ.40వేల ఖర్చుతో జూనియర్ కళాశాల విద్యార్థులకు ఐఐటి పుస్తకాలు,మణుగూరు అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత,అశ్వాపురం కళాశాలలో విద్యార్థులకు రూ.20వేలు అందజేత.సొంత ఖర్చులతో ఆదర్శ వివాహాలు,ఆకలిగొన్న వారికి స్వయంగా వడ్డించడం ఎంతో సంతృప్తినిస్తోందని లయన్స్ చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ వ్యవస్థాపకులు హరిబాబు, రాము, తారప్రసాద్, రమేష్, ముత్యాలరావు,దుస్సా సమ్మయ్య,9క్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు.




## హాత్ సే హాత్‌ను విజయవంతం చేయండి

*అశ్వాపురం ప్రభాతవార్త :*

నియోజకవర్గంలో రేపటినుండి చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలకేంద్రంలో పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేట్టిన భారత్ జోడో యాత్రను స్ఫూర్తిగా తీసుకొని,రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా మేడారం నుండి హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర ప్రారంభించారని,జిల్లా ప్రజలు,కాంగ్రెస్ శ్రేణులు రేవంత్‌రెడ్డి పాయాత్ర కొరకు ఎదురు చూస్తున్నారని, నియోజకవర్గం నుండి భారీసంఖ్యలో పాదయాత్రలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు తాళ్ళూరి చక్రవర్తి,అశ్వాపురం మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, బూర్గంపాడు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి,మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ,మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎం.డి ఖాన్,నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, కనితి కృష్ణ,బీసీసెల్ మండల అధ్యక్షులు బచ్చు వెంకటరమణ, కాకా రాములు,నర్సింహారావు,కరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మహేష్‌అగర్వాల్

*రాయపర్తి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*

మండలంలోని జయరాంతండా(ఎస్) గ్రామానికి చెందిన లావుద్య సూర్యశోభల కూతురు సింధు నూతన పల పుష్ప వస్త్రాలంకరణ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. లకావత్ భాస్కర్, లావుద్య మంజ్యా, లావుడ్యా రవీందర్, బనోతు గణేష్, లకావత్ సుధాకర్, లావుద్య రందన్, గడ్డం కిరణ్, లావుద్య, లింగం, సోమన్న పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఆసరా తప్ప ఆత్మగౌరవంలేని దివ్యాంగులు

*అశ్వాపురం,ఫిబ్రవరి12,ప్రభాతవార్త.*

రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆదివారం హాత్‌సే హాత్ జోడో యాత్ర చేపడుతున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి వివరించారు.ఈ సందర్భంగా వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటి ,తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపనేని మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 11లక్షలమంది దివ్యాంగులుంటే వారిలో 5లక్షలమందికి మాత్రమే ఆసరా ఫించను అందుతుందని,మిగతావారికి మీ ఇంట్లో ఒకరిపేరు మీద ఇల్లు వుందని,కారు వుందని,ఒకకన్ను వుందని,మీరు దివ్యాంగులు కాదని రకరకాల కారణాలతో వారిని అనర్హులుగా పేర్కొంటూ,సగంమందికి మాత్రమే ఫించన్లు చెల్లిస్తుందని అవి ఎప్పుడు బ్యాంకులో పడతాయోనని రోజులకొద్దీ వేచి చూడాల్సి వస్తోందని, ప్రభుత్వం చేతులు దులుపుకుంటూ దివ్యాంగులను వంచనకు



గురిచేస్తుందని,రాష్ట్రంలో దివ్యాంగులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వికలాంగుల చట్టం 2016ప్రకారం రాష్ట్రప్రభుత్వం వికలాంగుల చట్టాన్ని సక్రమంగా అమలుచేయడంలేదని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి దివ్యాంగులకు న్యాయం చేయాలని రేవంత్‌రెడ్డిని కోరారు. స్పందించిన రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులను విద్య,ఉద్యోగ,ఉపాధిలో మోసం చేయడం బాధాకరమని,ఈ విషయంపై ఖచ్చితంగా దివ్యాంగులకు న్యాయం జరిగేలా పోరాడుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మానవత –రాయ్, వీరబాబు,బి బాబు, దివ్యాంగ ఉద్యోగ సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శి రమణయ్య, విజేఏసీ జిల్లా కన్వీనర్ నాగేశ్వరరావు, టివిపిఎస్ ప్రధానకార్యదర్శి మేడి ప్రవీణ్, కళా బాబు రెడ్డి, లింగస్వామి, రమా దేవి, తాజుద్దీన్,ప్రసాద్ అల్తాప్, సాంబ శివరావు, గురుమల్లు,సుధాకర్,బాబు పాల్గొన్నారు.

# ఇల్లెందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్లు పర్యటన





**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి సంస్థలో నూతనంగా డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ పీపీ జి.వెంకటేశ్వరరెడ్డిలు ఆదివారం ఇల్లెందు ఏరియాలో పర్యటించారు. ముందుగా నూతన డైరెక్టర్లకు ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం ఎం.షాలేమురాజు పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. అనంతరం ఏరియాలోని విభాగాల అధిపతులతో ఉత్పత్తి సాధనపై సమీక్షా సమావేశం నిర్వహించి నూతన జేకే ఉపరితలగని ఏర్పాటుకై అందరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఏరియాలోని జేకే ఉపరితల గని వ్యూ పాయింట్ నుంచి గనిలోని పని ప్రదేశాలను సందర్శించి అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. నూతనంగా సింగరేణి సంస్థ నిర్మిస్తున్న బుగ్గవాగు వంతెన పనులను పరిశీలించారు. అనంతరం జీఎం కార్యాలయంలో జేకే ఓసీ, కోయగూడెం ఓసీ అధికారులతో జీఎం ఎం.షాలేమురాజు సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రక్షణాధికారి పి.శ్రీనివాసు, ఏజీఎం ఐఈ గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం వర్క్‌షాప్ శేఖర్‌బాబులు పాల్గొన్నారు.

# బోడు ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమేళనం





**టేకులపల్లి, ప్రభాతవార్త :**
టేకులపల్లి మండలం బోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమేళనం జరిగింది. 1989-90 సంవత్సరం పదో తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ సమేళనాన్ని నిర్వహించారు. 1989-90 అప్పటి ప్రధానోపాధ్యాయుడు సామినేని సత్యనారాయణ, అప్పటి పేరెంట్స్ కమిటీ ఉపాధ్యాయులు అన్నారపు వెంకటేశ్వర్లు, తేరాల రాజేశ్వరరావులను పూర్వ విద్యార్థులు పూల గుచ్ఛమిచ్చి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివిధ హోదాల్లో ఉన్న విద్యార్థులు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఆనాటి పరిస్థితిని నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డి.నరేంద్రాచారి, పూనెం నాగేశ్వరరావు, ఈసం రామస్వామి, పోతుగంటి వీరభద్రం, బాదావత్ గోవింద్, సాయిని లక్ష్మిబాయి, భూక్యా స్రవంతి, బోగి భాగ్యలక్ష్మి, సర్పంచి ఇర్ప లక్ష్మినారాయణ, కుంజ సాంబశివరావు, ముత్తయ్య, అప్పటి పేరెంట్స్ కమిటీ చైర్మన్ దూసా రాజలింగం, విద్యార్థులు కేగర్ల శ్రీనివాస్, కుంజ సూరయ్య, వెంకన్న, నరసింహారావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు గిరిజనుల భూములే ఉన్నాయా..



**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**
గతంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణం కోసం మున్సిపాలిటీ పరిధిలోని సాలార్‌తండా ప్రాంతంలో గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములను ప్రభుత్వం లాక్కొని కార్యాలయాలు నిర్మాణం చేపట్టడం జరిగిందని సేవాలాల్‌సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారవత్ వెంకన్ననాయక్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో దౌర్జన్యంగా అధికారులు గిరిజనుల సాగుభూములను లాక్కుంటుండగా ఆ ప్రాంతానికి సేవాలాల్‌సేన ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వెళ్లి గిరిజనులతో మాట్లాడి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో కలెక్టర్ ప్రీతిమీనా భూములు కోల్పోయిన గిరిజన కుటుంబాలు ఉన్న స్థలంలో ఇళ్లు నిర్మించుకోవచ్చని చెప్పడం జరిగిందని గిరిజనులు వారి భూమిలోనే ఇళ్లు కట్టుకుంటుంటే అధికారులు తొలగించడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు గిరిజనులకు అన్యాయం జరుగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు నందులాల్‌నాయక్, దారావత్ రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి సురేష్‌నాయక్, బొడ సమన్ పాల్గొన్నారు.

# ఎంపి,ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నేతల ఆరోపణలు సరికావు



**మరిపెడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**
ఇటీవల డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యులు రాంచంద్రునాయక్ ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్‌లపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా గ్రాంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ అతిథి గృహంలో ఆయన మాట్లాడుతూ.. గత 45సంవత్సరాలుగా డోర్నకల్ ప్రాంతంలో మచ్చలేని నాయకునిగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరిపాలిస్తుంటే అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపణలు చేయడం సమంజసం కాదని ప్రజల మన్ననలు పొందాలి తప్పా తప్పుడు ఆరోపణలు చేయకూడదని హితవుపలికారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్ పార్టీ తాడులేని బొంగరంలా తయారైందన్నారు. కాంగ్రెస్ నాయకులు రాజకీయ లబ్ధికోరకే యాత్రలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, బుచ్చిరెడ్డి, ఎన్.సుదర్శన్, లతీఫ్, హతిరాం, వెంకన్న, రేఖ వెంకటేశ్వర్లు, బాలాజీ, శ్రీనివాస్, భద్రయ్య, హుస్సేన్, పి.వెంకన్న,మక్బూద్ పాల్గొన్నారు.




## మహాపాదయాత్రను విజయ వంతం చెయ్యండి



**బయ్యారం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**
కెసిఆర్ ప్రభుత్వం ఆదివాసీలకు అడవిపై హక్కులేదని అనడాన్ని నిరసిస్తూ ఈ నెల 24న జిల్లాలోని గంగారం నుండి కొత్తగూడ వరకు ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో జరిగే మహాపాదయాత్రను విజయవంతం చెయ్యాలని ఆదివాసీ జెఏసి చైర్మన్ దాట్లనాగేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్లు ఈసం సుదాకర్ కల్తీవీరస్వామిలు కోరారు.ఆదివారం మండలకేంద్రంలో జరిగిన సమావేశానికి హాజరైన వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5వషెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలకు అడవిపై హక్కులేదంటూ హక్కుపత్రాలు పొందడం అసలు హక్కే కాదంటూ అసెంబ్లీలో మాట్లాడిన సియం కెసిఆర్ తక్షణమే గిరిజనులకు క్షమాపణ చెప్పాలని ఆదివాసీ జేఏసి చైర్మన్ దాట్లనాగేశ్వరరావు, రాష్ట్రకన్వీనర్లు ఈసం సుదాకర్ కల్తీ వీరస్వామిలు డిమాండ్ చేశారు. జెఏసి మండల కన్వీనర్ కొర్స నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెఏసి నాయకులు ఈసంవెంటేశవర్లు,తాటిమదు,ఊకె శంకర్ బొల్లిసారయ్య,కుంజా శ్యామ్,గీతపెల్లిసమ్మయ్య,కొర్స పాపారావు,పెనక బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రం నుండి తొర్రూరుకు ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలి



**మహబూబాబాద్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**
నిత్యం జిల్లాలోని తొర్రూరు డివిజన్ కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుండి డివిజన్ కేంద్రానికి ప్రజలు వివిధ పనులకు వస్తూపోతూ ఉంటారని ఇలాంటి సమయంలో ఆర్డినరీ బస్సులు పూర్తిస్థాయిలో నడపడం వలన సమయానికి చెరుకోలేక పోతున్నారని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఫైండ్ల యాకయ్య అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తొర్రూరు, మహబూబాబాద్ డిపోల నుండి ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు అనుగుణంగా ఆర్డినరీ బస్సులతోపాటు ఎక్స్‌ప్రెస్ బస్సులను కూడా నడపాలని, జిల్లాకేంద్రంలోని తొర్రూరు బస్టాండ్ ప్రాంతంలో కనీస నీడతోపాటు సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మంగళంపెల్లి మధు, ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇల్లెందులో పెన్షన్ అదాలత్ నిర్వహణ

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని సింగరేణి మాజీ ఉద్యోగుల పెన్షన్, సీఎంపీఎఫ్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం సోమవారం సాయంత్రం స్థానిక వైసీవోఏ క్లబ్‌లో పెన్షన్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. పెన్షన్ అదాలత్‌ను అసిస్టెంట్ కమీషనర్ సీఎంపీఎఫ్ కొత్తగూడెం వారు హాజరవుతారని తెలిపారు. మాజీ ఉద్యోగులు సకాలంలో హాజరై తమ యొక్క పెన్షన్, సీఎంపీఎఫ్ సంబంధిత సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే తక్షణమే పరిష్కరించుకోవాలని జీఎం తెలిపారు.

# శ్రీ గౌతమి స్కూల్‌లో ఘనంగా వీడ్కోలు వేడుక





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ గౌతమి పబ్లిక్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక ఘనంగా జరిగింది. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు నృత్యాలతో, ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, కొఠారు చలపతిరావులు మాట్లాడుతూ త్వరలో జరగనున్న వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాలలో క్రమశిక్షణతో నేర్చుకున్న అంశాలు, విద్యాబుద్ధులు ఉన్నత స్థాయి చదువుల్లో కూడా కనబరుస్తూ సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం తమకు చదువు నేర్పిన టీచర్‌లకు వీడ్కోలు పలుకుతున్న విద్యార్థులు జ్ఞాపికలు అందజేసి వారితో ఆశీర్వాదాలు తీసుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో టీచర్‌లు కన్నారావు, వెంకటరావు, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, రాము, కృష్ణవేణి, వాసవి, శైలజ, గణేశ్వరి, సుజాత, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.




## పేటలో మంచు ప్రభావం



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆదివారం భారీగా మంచు కురిసింది. ఉదయం నుండి దాదాపు 8గంటల వరకూ మంచు ప్రభావం అధికంగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా వాహన దారులు నానా అవస్థలు పడ్డారు. అశ్వారావుపేట పట్టణాన్ని మంచు కమ్మేయడంతో రహదారులు మంచుతో మూసుకుపోయాయి. ఇదిలా ఉండగా ఇప్పుడిప్పుడే మామిడి పూత వస్తుండటంతో మంచు ప్రభావానికి పూత మాడిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శిక్షణా తరగతులకు హాజరైన ప్రెస్‌క్లబ్ సభ్యులు



*దమ్మపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రం కొత్తగూడెం తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. రెండవ రోజైన ఆదివారం జరుగుతున్న శిక్షణా తరగతుల్లో దమ్మపేట మండలానికి చెందిన ప్రెస్‌క్లబ్ సభ్యులు పలువురు హాజరైనారు. దమ్మపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సికె నాగార్జున ఆధ్వర్యంలో పలువురు హాజరు కావడం జరిగింది.

## జైశ్రీరాం ఫౌండేషన్ తరుపున ఆర్థిక సహాయం



*రాజాపేట, ప్రభాతవార్త :*
రాజాపేట గ్రామంలో ఆదివారం స్వర్గం రామచంద్రం మృతిచెందగా ఆయన కుటుంబానికి జైశ్రీరామ్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఉట్కూరు అశోక్, చెలమనపల్లి లక్ష్మణ్, పులంగారి శ్రీకాంత్, చింతం వేణు, సంగం వేణు, బిడిలా హరిబాబు, ఎం.డీ.ఐయిమత్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఈవోపై చర్యలు తీసుకోవాలి -బెలిదే అశోక్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*
విదేశాలలో శ్రీయాదాద్రి నరసింహాస్వామి వారి విశిష్టత తెలియజేసేందుకు ఆలయ బృందం వెళ్ళడం జరిగిందని, యాదాద్రి శ్రీలక్ష్మినరసింహాస్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన పూర్వగిరి బ్రహ్మోత్సవాలు జరుతుండగా ఆలయ ఈవో ఆస్ట్రేలియా వెళ్ళడం నిర్లప్తకు నిదర్శనమని, ఈ నెలలోనే యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి బ్రహోత్సవాలు ఉన్న విషయం తెలిసిన కానీ ఇంచార్జ్ ఈవోకు వదిలివేసి బాధ్యతలు విస్మరించి ఆస్ట్రేలియా పర్యటన వెళ్ళిన ఈవోపై చర్యలు తీసుకోవాలని యాదగిరి గుట్ట బిజేపీ నాయకులు బెలిదే అశోక్ ఆదివారం ఒక సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. ఎంతో పవిత్రంగా భావించే ఉత్సవమూర్తులను అర్చకులు తప్ప మరెవ్వరూ తాకకూడదు కానీ విదేశీ పర్యటనలో ఉన్న అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. ఎవరు పడితే వారు స్వామి వారిని ఎలా తాకుతారని, స్వామివారిని సీట్లో కూర్చోబెట్టి సీటు బెల్ట్ పెట్టడం చాలా అభ్యంతరకరమని, తక్షణమే ప్రభుత్వ శాఖ పరమైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 11వ రోజుకు చేరిన జర్నలిస్టుల నిరాహారదీక్షలు



*భూపాలపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*
మాకు కేటాయించిన భూమిని మాకే కేటాయించాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేపట్టిన నిరాహారదీక్షలు ఆదివారం నాటికి 11వ రోజుకు చేరాయి. పట్టణంలోని సర్వేనెంబర్ 141లో 2013లో అప్పటి అధికారులు 47 మంది జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వగా అట్టి స్థలంలో కొంత మంది మున్సిపాలిటి అనుమతి మేరకు ఇండ్ల నిర్మాణం చేపట్టగా జిల్లా కలెక్టర్ అడ్డుకోవటంను నిరసిస్తూ 11వ రోజులుగా జర్నలిస్టులు నిరాహారదీక్షలు చేపట్టారు. ఇప్పటికే పలు రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మద్దతు తెలిపాయి. ఆదివారం దీక్షలకు తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రగిరి శంకర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు మొలుగూరి రవీందర్, బట్టు విజయ్‌కుమార్ తదితరులు సంఘీభావం ప్రకటించారు.

## ఉత్సవ కమిటీ ఎన్నిక



*భూపాలపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త*
జయశంకర్ భూపాలపల్లి జిల్లా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 15న తారీఖున అధికారికంగా నిర్వహించుటకు ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు బానోతు రాజునాయక్, గౌరవ అధ్యక్షుడు నంగావత్ రాజేష్‌నాయక్ వెల్లడించారు. ఉత్సావ కమిటీ గౌరవ అధ్యక్షులుగా నంగావత్ రాజేష్‌నాయక్, అధ్యక్షుడు బానోతు రాజునాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర తిరుపతి నాయక్, ఉపాధ్యక్షులుగా లావుడియా హరిభూషణ్, ఇస్లావత్ దేవన్, గుజురోత్ రాజునాయక్, అజ్మీర సమ్మయ్య, బానోతు జుమ్మునాయక్, నంగావత్ సుమన్, అజ్మీర శ్రీనివాస్, బానోతు బిక్యనాయక్, అజ్మీర శంకర్‌నాయక్, బానోతు జుమ్మునాయక్, అజ్మీర రాజునాయక్, భూక్య రాజునాయక్, బానోతు జవహర్‌లాల్ నాయక్, ప్రచార కార్యదర్శులుగా బానోతు రాకేష్, నంగావత్ ప్రకాష్, బానోతు దేవేందర్, బానోతు రాజేశ్వర్, నంగావత్ భాస్కర్, నంగావత్ తిరుపతి, అజ్మీర కిరణ్‌నాయక్, నంగావత్‌రాజేందర్, లావుద్య మొగిలి, కార్యదర్శులుగా అజ్మీర జైపాల్‌నాయక్, లావుడియా మధుకర్‌నాయక్, అంగోత్ నాగ్య నాయక్, గుగులోత్ రామ్‌కిషన్, గుగులోత్ సుందర్, బానోతు సమ్మయ్య, వాంకుడోత్ లక్పతినాయక్, భూక్య రాజునాయక్, తిరుపతి నాయక్, కార్యనిర్వాహకులు బానోతు సేవానాయక్, నంగావత్ రాజునాయక్, గుగలోతు సంతోష్‌నాయక్, ధరావత్ రాజునాయక్, సహాయ కార్యదర్శి ఇస్లావత్ రాజునాయక్, అజ్మీర సారయ్యనాయక్, నంగావత్ నానునాయక్, బానోతు రాజేందర్ ఎన్నికయ్యారు.

## వాసవి దేవాలయంలో పాలు పొంగలి కార్యక్రమం



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*
స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మాఘ ఆదివారం పురష్కరించుకొని పాలపొంగలి కార్యక్రమం నిర్వహించారు. సూర్యనారాయణమూర్తికి ప్రతికరమైన రోజు కావడంతో భక్తులు తీసుకువచ్చిన బియ్యము, బెల్లము, ఆవుపాలు, జీడిపప్పు, కిస్మిస్, యాలకులుతో కలిసి పాలుపొంగు కార్యక్రమం నిర్వహించి స్వామివారికి నివేదన సమర్పించారు. అనంతరం ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, ఇతర సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఊట్లపల్లి సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందడం జరిగింది. ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం కొండపల్లి గ్రామానికి చెందిన పిరాల ప్రసాద్(30) ట్రాక్టర్‌తో పత్తి లోడుతో అశ్వారావుపేట వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో అశ్వారావుపేట మండలంలో ఊట్లపల్లి సమీపంలో పత్తిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుకనుండి రాళ్ళ బండలతో ఆంధ్రా వైపు వెళ్తున్న కంటైనర్ లారీ ఢీ కొనడంతో ప్రసాద్ అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం అశ్వారావుపేట వైద్యశాలకు తరలించారు. కంటైనర్ లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# చిన్న పత్రికలకు అక్రిడేషన్లు లేవు

## పేరుకే ఫోర్త్ ఎస్టేట్

వైరా, ఫిబ్రవరి12,ప్రభాతవార్త:




వైరాలో గత నాలుగు రోజులుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు రిలే నిరహార దీక్షలు చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం పలు రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ సమాజంలోఫోర్త్ ఎస్టేట్‌గా ప్రత్యేక స్థానం కలిగిన జర్నలిస్టులు ఆర్థిక స్థితిగతుల్లో మెజారిటీ జర్నలిస్టులు దయనీయ స్థితిలో ఉన్నారని, జర్నలిస్టుల దీక్షకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. చిన్న పత్రికలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిబంధనలతో అక్రిడేషన్ కార్డులు ఇవ్వడం లేదని, నిబంధనలు లేకుండా ప్రతి గ్రామంలో విలేకరులకు అందజేయాలని పలువురు పేర్కొన్నారు. జర్నలిస్టుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిఉ్టల ఇళ్ళ స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు ఆదివారం ఈ దీక్షకు సిపిఐ పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబాబు, వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, షేక్ షరీఫ్, గారపాటి అశోక్, సిపిఎం పార్టీ కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, ఏఐటియుసి కార్యదర్శి రజాక్‌మియా, భూక్యా వీరభద్రంతో పాటు వైరా మున్సిపాలిటీ నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, కుదురుపాక దర్గయ్య, మండల నాయకులు కుదురపాక శ్రీహరి, రాచమళ్ళ శ్రీనివాసరావు, మంచికంటి శంకర్, శ్రీకాకుళం శ్రీరంగం, శ్రీహరి తదితరులు దీక్షకు మద్దతు తెలిపారు. ఆర్‌టిఐ నాయకులు డేవిడ్ వెంకటలక్ష్మితో పాటు ఓర్సు శ్రీను, నల్లగట్ల బాబు తదితరులు శిబిరానికి మద్దతుగా సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ సమాజంలో ఫోర్‌నత ఎస్టేట్‌గా పిలువబడే జర్నలిస్టులు ఆర్థిక స్థితిగతుల్లో దయనీయ పరిస్థితుల్లో నేటికి ఉన్నారని, పత్రికల ద్వారా టివి ఛానల్ ద్వారా ఎన్నో మానవీయతను చాటి చెప్పే వార్తలు ప్రసారం చేసిన జర్నలిస్టుల వ్రాతలు నేటికి మారడం లేదని ప్రభుత్వం వారికి న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శిబిరంలో మౌనదీక్ష చేపట్టారు.

# రూప్లానాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12

అనాదిగా వస్తున్న సంస్కృుతి సాంప్రదాయాలను ఎవరూ విస్మరించవద్దని, వాటిని గౌరవప్రదంగా సంరక్షించాలని సర్కిల్





ఇన్స్‌పెక్టర్ భూక్యా రవీందర్ అన్నారు. గిరిజన ఆరాధ్య దైవం సంతు సేవాలాల మహారాజ్ 284 జయంతి వేడుకలను సింగరేణి మండలం మాణిక్యారం పంచాయతీ రూప్లానాయక్ తండాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్తానిక గ్రామానికి చెందిన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి కార్యక్రమంలో బాగంగా సేవాలాల్ మహరాజ్‌చిత్రపటానికి పూలమాల వేసి భోగ్ బండారో వెలిగించి గ్రామంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని సేవాలాల్ మహారాజ్‌ను వేడుకున్నట్లుగా సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ అనంతపురం జిల్లా గుత్తి మండలం గుంతకల్లు పట్టణంలో రాంజీ నాయక్ తండాలో 1739 పిబ్రవరి 15న బీమానాయక్, దర్మానీబాయి దంపతులకు సేవాలాల్ మహారాజ్ జన్మించినట్లు చెప్పారు వారి కుటుంబ వారసత్వంగా వస్తున్న పశువుల పోషణను వృత్తిగా స్వీకరించి మేరామా తల్లిని ఎదిరించి తన సాదన కోసం ఆదర్శంగా నిలిచిన వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అన్నారు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సేవాలాల్ గొప్ప గిరిజన బిడ్డగా అతని ఆదర్శాలు నిలుస్తాయని అన్నారు అనంతరం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఏడాది సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించే



క్రమంలో తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఇ భూక్యా లాల్‌సింగ్ నాయక్, నునావత్ వెంకన్న నాయక్, హరిదాస , చంద్రు, రాజేష్ ,గన్యా, భూక్యా, బాలు నాయక్, సుమాన్, శ్రీనివాస్, పూల్ సింగ్, రవి, గ్రామస్తులు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ చిత్రపటాలను ఆవిష్కరించిన జీవన్‌లాల్

కారేపల్లి, ప్రభాతవార్త, పిబ్రవరి 12

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీలో గల కోటమైసమ్మ ఆలయంలో ఆదివారం సాయంత్రం రాష్ట్ర ఇన్‌కంటాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్ సందర్శించి ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. వర్సాట్రస్ ట చైర్మన్‌డాక్టర్ వర్సా పట్టాబిరామారావు ఆలయ మర్యాదలతో పూర్ణకుంబంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ పట్టాబిరామారావు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని మండపంలో ఆర్‌టిఐ కమీషనర్



గుగులోతు శంకర్‌నాయక్‌తో కలిసి సంత్ సేవాలాల్ చిత్రపటాలను ఆవిష్కరించారు. ఐఆర్‌ఎస్ అధికారి జీవన్‌లాల్‌ను గజమాలతో స్థానిక నేతలు సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ ఆశీస్సులతో సాంప్రదాయాలను పాటించాలన్నారు, కోరిన కోర్కెలు తీర్చే కోటమైసమ్మ తల్లి అనుగ్రహం అందరిపై ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాసరావు, అడ్డగోడ అయిలయ్య, మర్సకట్లరోశయ్య, దేగల ఉపేందర్, వాంకుడోతు నరేష్‌నాయక్, బెల్ కంపెనీ డిఎం రవినాయక్, సర్పంచ్‌లు బానోతు కుమార్, మాలోతు కిషోర్, బానోతు బన్సీలాల్, యర్రబెల్లిరఘు, బానోతు కోటి, బానోతు రూపా ,, తొగర శ్రీను పాల్గొన్నారు.

## గీతకు ఘన నివాళి

కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12

సింగరేణి మండలం బాగ్యనగర్‌తండాకు చెందిన గుగులోతు బీకా ్య కుమార్తె గీత అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర , ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, నేతలు బాదిత కుటుంబాన్ని పరామర్శించి పార్ధివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాంకిషోర్‌నాయక్, హారు నాయక్, వాంకుడోతు సక్రు, హనుమ, రవినాయక్, భూక్యా మోతీలాల్, గుగులోతు పవన్ తదితరులు పాల్గొన్నారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన మదన్‌లాల్



వైరా, ఫిబ్రవరి12,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డు గండగలపాడులో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నూతన దంపతులు అయిన ఈలప్రోలు శ్రీకాంత్, శ్రీలత దంపతులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, రంగా వాసవి, దొంతెబోయిన గోపి, గోరింట్ల అప్పారావు, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కిలారి కిరణ్‌కుమార్, పాముల వెంకటేశ్వర్లు, కారుకొండ బోస్, ఏలూరి నర్సింహారావు, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి సాకేత్‌క్రిష్ణను ఆశీర్వదించిన బానోతు



వైరా, ఫిబ్రవరి12,ప్రభాతవార్త:

పెరుమాళ్ళ(భూమాత) కృష్ణమూర్తి, పద్మావతి దంపతుల మనువడు( డాక్టర్ సతీష్‌కుమార్, ఆశాజ్యోతి దంపతుల కుమారుడు) సాకేత్ క్రిష్ణ పంచకట్టు వేడుకల్లో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ చిన్నారి సాకేత్‌క్రిష్ణను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, రంగా వాసవి, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కిలారి కిరణ్, వనమా చిన్ని, పాముల వెంకటేశ్వర్లు, ఏలూరి నర్సింహారావు, ముదిగొండ పుల్లయ్య, కారుకొండ బోస్, వజినేపల్లి చక్రవర్తి, నూకల వాసు, మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆర్టీఐ కమీషనర్



కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీలోగల కోటమైసమ్మ దేవాలయాన్ని ఆదివారం ఆర్‌టిఐ కమీషనర్ గుగులోతు శంకర్‌నాయక్, లక్ష్మీ దంపతులు సందర్శించి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎండోమెంటు ఇఓ వెంకటాచార్యులు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ పూజారి కొత్తలంక కైలాసశర్మ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దంపతులు అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కోటమైసమ ్మ అమ్మవారికి తమ కుటుంబసభ్యుల తరపున మొక్కులు చెల్లించుకున్నామన్నారు ఈ డివిజన్‌లోనే అమ్మవారికి ప్రత్యేకత ఉందని, దసరా సందర్భంగా నిర్వహించే జాతర లక్షలాది మంది ప్రజలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడమే నిదర్శనమన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి



**తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని బిజేపి పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. ఆదివారం గాదె కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనతో అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఇప్పుడు దాని ఊసే ఎత్తడం లేదన్నారు. అభివృద్ధి కోసం వచ్చే నిధులను కేంద్రం నుంచి వస్తున్నాయని కాని వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపద వెంకట రామారావు, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కోఆపరేటివ్ సెల్ అధ్యక్షుడు బాలాజీ నాయక్, మండల కార్యదర్శి తొండపు మధు, దళిత మోర్చా అధ్యక్షులు గొల్లమందల నరేష్, నాయకులు రాయల రమేష్, నాగేశ్వరరావు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఫామాయిల్ పంటకు గిట్టుబాటు ధర కల్పించండి

*- మార్కెట్ కమిటీల ద్వారా లింక్ రోడ్లు ఏర్పాటు చేయండి -కల్లూరుగూడెంలో ఫామాల్ ఫ్యాక్టరీ నిర్మించండి*

## అసెంబ్లీలో ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:**

రాష్ట్ర శాసన సభ బడ్జెట్ సమావేశాలలో చివరి రోజు ఆదివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం వరి పంటల బదులు పామాయిల్ పంట సాగుచేయాలని ప్రచారం చేస్తున్న దృష్ట్యా పామాయిల్ పంటకు కేంద్ర ప్రభుత్వం పై డిమాండ్ చేసి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించే విధంగా డిమాండ్ చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర సభలో అన్నారు. గతంలో టన్ను రూ. 20 వేలు ఉన్న ఫామాయిల్ ధర రూ. 12 వేలకు పడి పోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నాని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సత్తుపల్లికి వచ్చినపుడు నియోజకవర్గంలో కొత్త ఫామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు హామీ ఇచ్చారని దీనికై కల్లూరుగూడెంలో ఫ్యాక్టరీ నిర్మాణానికి 25 ఎకరాల భూమిని కూడా సేకరించడం జరిగిందని, ఇక్కడ ఫ్యాక్టరీ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని మంత్రిని ఎమ్మెల్యే సండ్ర కోరారు. అదే విధంగా రాష్ట్రంలో 5 వేల ఎకరాలు కొబ్బరి తోటలు విస్తరించి ఉన్నాయని, వాటిలో అంతర్ పంటలు వేస్తున్నారని,



ఆంధ్రాలో కొబ్బరి బోర్డు శాఖ ఏర్పాటు చేశారని, తెలంగాణలో ఎక్కడా కొబ్బరి బోర్డులు ఏర్పాటు చేయకపోవడం విచిత్రంగా ఉందని, వెంటనే కొబ్బరి బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో వ్యవసాయ మార్కెట్ కమటీల ద్వారా గ్రామాలకు లింకు రోడ్లు ఏర్పాటు చేసే వారని అట్టి రోడ్లు ద్వారా వ్యవసాయ పనులకు వెళ్లి రావడం మరియు ఉత్పత్తులు తీసుకురావడం జరిగేందని, నేడు అట్టి రోడ్లు దెబ్బతిన్నాయని, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా వసూల్లు చేస్తున్న నిధుల ద్వారా వెంటనే లింకు రోడ్లను ఏర్పాటు చేయాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా ఉద్యాన వన పంటలపై కోతుల బెడద తీవ్రంగా ఉందని,కోతుల బెడద పంటలపై పడకుండా నివారించాలని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసకొచ్చారు. అలాగే గ్రామ దీపికలు గ్రామాలలో శక్తివంచన లేకుండా అతి తక్కువ వేతనంతో గ్రామ దీపికలు, ఐకేపీ, పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్‌లు, వీఏవోల గౌవర వేతనం రూ. 3900 మాత్రమే ఉందని, ఈ వేతనాన్ని పెంచి వారిని ఆదుకోవాలని ఎమ్మెల్యే సండ్ర సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులర్ చేసి పెంచిన ప్రొఫేషన్‌కాలాన్ని వారి సర్వీస్ కాలంగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సభలో ఎమ్మెల్యే సండ్ర కోరడం జరిగింది. ఎమ్మెల్యే సండ్ర ప్రతిపాదనలకు మంత్రి నిరంజన్‌రెడ్డి స్పందిస్తూ పామాయిల్ టన్ను రూ. 15 వేలు ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, ఈ ధర ప్రకటించేంత వరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతామని మంత్రి నిరంజన్ రెడ్డి సభలో హామీ ఇచ్చారు. అలాగే ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం ఆయిల్ ఫెడ్‌కు కేటాయించడం జరిగిందని, త్వరలో నిర్మాణ పనులు జరుగుతాయని అన్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం అవసరమయ్యే లింకు రోడ్ల నిర్మాణం కూడా అవసరమైన ప్రాంతాలలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా గుర్తించి పూర్తి చేస్తామని, కొబ్బరి బోర్డు ఏర్పాటుకు శాస్త్రవేత్తలైన నిపుణులను అడిగి తెలుసుకొని తెలంగాణలో కొబ్బరి బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ఉధ్యాన వన పంటలపై కోతుల బెడదను నివారించే వరకు ప్రత్యేక ని పుణులతో కోతులఫ్యామిలీ ప్లానింగ్‌పై చర్యలు తీసుకుంటామని మంత్రి నిరంజన్ రెడ్డి సభలో హామీ ఇచ్చారు.

# సత్తుపల్లిలో హాత్ సే హాత్ జోడో యాత్ర

## గ్రామాలలో జెండా ఆవిష్కరించిన మాజీ మంత్రి సంబాని

**సత్తుపల్లి, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:**

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో టీసీసీసీ ఉపాధ్యక్షులు, మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ సత్తుపల్లి ఆదివారం హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యమంలో ముందుగా జవహర్ నగర్, ఎన్టీఆర్ నగర్, గాంధీ నగర్, వెంగళరావునగర్‌లలో కాంగ్రెస్ పార్టీ జెండాను మాజి మంత్రి సంభాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడపడపు తిరుగుతూ రానున్న రోనులలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకోసం చేప ట్టే కార్యక్రమాలను వివరిస్తూ క రపత్రాలను ఇంటింటికీ అందజేయడం జరిగింది. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాల యొక్క



పనితీరును దుయ్యబడుతూ వారు ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని సంభాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు శివ వేణు, కొర్రపాటి సాల్మన్‌రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, నియోజవకర్గఎస్టీ సెల్ అధ్యక్షులు అలావత్ వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్ కుమార్, కల్లూరు మండల అ ధ్యక్షులు దుర్గా ప్రసాద్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కృష్ణ కుమారి, వెంకటాచారి, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## గుత్తి కోయల కుటుంబాలకు దోమ తెరలు పంపిణి



**తల్లాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రామానుజవరం గ్రామపంచాయితీ వార్డు సభ్యులు బొగ్గుల రామకృష్ణారెడ్డి-వెంకట్రావమ్మ దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా ఏన్కూరు మండలం కొత్త మేడేపల్లి గ్రామంలో నివశిస్తున్న గుత్తికోయలకు చెందిన 60 కుటుంబాలకు ఆదివారం 150 దోమ తెరలతో పాటు గర్భిణీ, బాలింతలకు పల్లీలు, బెల్లం, పప్పు చెక్కలు, స్వీట్లు, బూంది, చిన్నారులకు కేక్‌లు, చాక్లెట్లు, సున్నుండలు, పలు రకాల తినుబండారాలను రామానుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామానుజవరం మాజీ ఉప సర్పంచ్ యన్నం శ్రీనివాసరెడ్డి, మా రత్తమ్మ స్వచ్ఛంద సేవా సొసైటి నిర్వాహకులు ఎన్‌జిఓ ఇశ్నపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు బొగ్గుల రామకృష్ణారెడ్డి, వెంకట్రావమ్మ, సమాజ సేవకురాలు సైదమ్మ, గుత్తికోయలు సుక్కి, బీమ్లా, అడమా, ఉంగి, రాజ్‌కుమార్, గంగరాజ్, ఐతా, పోచమ్మ, గంగా, బూద్రి, నింగి, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధను అక్కున చేర్చుకున్న అన్నం ఫౌండేషన్



**కల్లూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

కల్లూరులో సాంబ చికెన్ కొట్టు వద్ద ఓ అనాధ వృద్ధురాలు గత మూడు రోజుల నుంచి అచ్చటనే ఉంటుంది. చికెన్ కొట్టు యజమాని సాంబశివరావు సమాచారం తెలసుకుని ఆమెకు కావాల్సిన సహాయసహకారాలు చేస్తూ మూడో రోజున అన్నం ఫౌండేషన్, ఖమ్మం వారికి సమాచారమిచ్చారు. అన్నం ఫౌండేషన్ శ్రీనివాసరావు ఆమె పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఆమెది ఆంధ్రాలోని తిరువూరు మండలం అని తెలుసుకున్నారు. ఆమె కుమారులు, భర్త చనిపోయిందని తెలిసింది. దీంతో అనాధగా మిగిలిపోవడంతో ఆమెను సాంబశివరావు అన్నం ఫౌండేషన్ వారికి అప్పగించారు. ఈ సందర్భంగా స్థానికులు మర్సకట్ల సాంబశివరావు, మర్సకట్ల సుందరం, దాసరి సంజయ్‌లు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో తల్లపురెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు సంస్కృతిని విదేశీ వారికి వివాహం ద్వారా పరిచయం చేసిన నిఖిల్

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** విదేశీ వారికి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను వివాహం ద్వారా పరిచయం చేసిన కొండబాల నిఖిల్ తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది కొండబాల కళాధర్ ఉమాల దంపతులకు కూతరు, కుమారుడు కాగా కూతురు వివాహం ఇటీవల జరగగా కుమారుడు నిఖిల్ అమెరికాలో విండ్ పవర్ యనర్జీ యపెక్స్ అను కంపెనీ వైస్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహిస్తూ స్థిరపడిన కొండబాల నిఖిల్ అమెరికా దేశంలో వర్జీనియా యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తి చేసి అక్కడ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో విధులు నిర్వహిస్తున్న అమెరికా దేశానికి చెందిన వధువు కెరిని ఎంచుకొని ప్రేమ వివాహం చేసుకున్నాడు.



సంవత్సరకాలం తర్వావత పుట్టిన ఊరుని పెరిగిన ప్రాంతాన్ని మర్చిపోకుండా తన వివాహ మహోత్సవాన్ని భారతదేశంలో తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కుటుంబ బంధుత్వాన్ని తన జీవిత భాగస్వామికి తెలియజేసే విధంగా హిందూ సాంప్రదాయాల ప్రకారం ఖమ్మం నగరంలోని స్వర్ణభారతి కళ్యాణ మండపంలో ఆదివారం అట్టహాసంగా మొదటి సంవత్సర వివాహ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. నిఖిల్ తాత కొండబాల సీతారమయ్య లక్ష్మీబాయ్ వారసత్వాన్ని మర్చిపోకుండా నిఖిల్ వధువు కేరి వివాహ మహోత్సవాన్ని ప్రముఖులు బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. నూతన వధువరులను ఎందరో ప్రముఖులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమలో నిఖిల్ తల్లిదండ్రులు కొండబాల కళాధర్, ఉమా, తమ్ముళ్ళు టీడీపీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, శ్యామ్, అశోక్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యా పాలనలో అభివృద్ధికి నోచుకొని డోర్నకల్

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు

**డోర్నకల్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా డోర్నకల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్‌ను ప్రజలు గెలిపిస్తుంటే అభివృద్ధి చెయకుండా కుటుంబ పాలనలాగా వ్యవహరిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావు అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని మజిద్‌సెంటర్‌లో ప్రజాగోస బీజేపీ భరోసయాత్రలో భాగంగా



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటిలో కూరగాయాల మార్కెట్‌నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి పనులు పూర్తి చేయలేదని అన్నారు. డోర్నకల్ ట్టణం పెరుకే నియోజకవర్గం అని అభివృద్ధిలో మాత్రం అమడదూరంలో ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజలు వచ్చే ఎన్నికల్లో భారతీయజనతా పార్టీని ఈ నియోజవకర్గంలో ఆదరించాలని విజ్ఞప్తి చెశారు. ఈ సమావేశంలో నియోజకవర్గఇంచార్జ్ లక్ష్మణ్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు దేవసింగ్‌నాయక్, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు మనోహార్, నాయకులు పెంటయ్య, గణేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## మహాశివరాత్రికి కట్టుదిట్టమైన బందోబస్తు



**కురవి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా, కురవి దేవస్థానం పరిసర ప్రాంతాలల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చొటుచేసుకోకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు ఎస్పీ చెన్నయ్య తెలిపారు. ఆదివారం మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని జాతర నిర్వహించే ప్రాంతంతోపాటు దేవాలయ పరిసర ప్రాంతం, చెరువు ప్రాంతంలోని తెపొత్సవ ప్రదేశాలను, భద్రకాళిసమేత వీరభద్రస్వామి కళ్యాణమండపం ప్రదేశాలను అధికారులతో కలసి పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఐ బి.రామునాయక్, దేవాలయ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వసతిగృహ సమస్యలు పరిష్కరించాలి

**మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యాబోధన చేస్తున్న ప్రభుత్వ వసతిగృహాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘం నాయకులు పొలెపాక వెంకన్న అన్నారు. ఆదివారం వసతిగృహంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో విద్యారంగానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించలేదని, విద్యార్థులకు భోజన చార్జీలు పెంచకపోవడం వలన నాణ్యమైన భోజనం అందడంలేదని ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు గణేష్, యాకన్న, ప్రశాంత్, పవన్, వీరన్న, శ్రీపాల్ తదితరులు ఉన్నారు.

## మిషన్‌భగీరథ మంచినీరు నిలిపివేత

**మరిపెడ, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలోని పాలేరు ఇంటెక్‌వెల్ మెయింటెనెన్స్ పనుల కొరకు ఫిల్టర్‌బెడ్‌ను మూడురోజుల పాటు నిలిపివేస్తున్నట్లు మిషన్‌భగీరథ ఈఈ సురేందర్ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. పాలేరు సెగ్మెంట్ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఖమ్మం జిల్లాలోని తిర్మలాయాపాలెం మండలంలో నీటిసరఫరాను నిలిపివేయడం జరుగుతుందని అందకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై పోలీస్టుస్టేషన్‌లో ఫిర్యాదు

**రాజాపేట, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాణ డా.బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై రాజాపేట మండల కేంద్రంలో పోలీసుస్టేషన్‌లో పలు పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఆదివారం ఫిర్యాదు చేశారు. ముందుగా రాజాపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి అనంతరం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బిఎస్‌పీ మండల అధ్యక్షులు కొమ్ము ప్రకాష్, ఎంఈఎఫ్ రాజాపేట మండల కన్వీనర్, ఇంజ మహేష్, బిఆర్‌ఎస్ కేవీ నియోజకవర్గ



నాయకులు మోత్కుపల్లి నవీన్, మొర్రి యాకయ్య, బిఎస్‌పీ నాయకులు వెంకటాపురం అశోక్, జంగ శ్రీకాంత్, చెవిటి ప్రవీన్, బిఆర్‌ఎస్ మండల నాయకులు గంధమల్ల సురేష్ ఇంజ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## మంటిస్సోరి స్కూల్‌పై ఆర్‌జేడీకి సీఆర్‌వో ఫిర్యాదు

**రాజాపేట, ప్రభావార్త :** రాజాపేటలో మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూన్ నిబంధనలను విస్మరించి డబ్బులు దండుకుంటూ పిల్లలను, తల్లిదండ్రులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆర్‌జేడీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆదివారం ప్రధాన కార్యదర్శి బొద్దుల నగేష్ వివరాలు తెలుపుతూ ఫిర్యాదు చేసి నెలలు దాడుతున్నప్పటికి స్పందించకపోవడం సబబు కాదని, మరుగుదొడ్లు, మూత్రశాలలు, క్రీడామైదానం, టీచర్స్ అసోసియేషన్, తల్లిదండ్రులు కమిటీ లేపకోవడం, ఫైర్‌సిస్టంలేకపోవడం, అపరిశుభ్రత నెలకొనడం ఉన్నాయన్నారు.




## నెల నెల వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** ప్రజల మనిషి, సిపిఎం నాయకుడు అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించిన నెల నెల వైద్య శిభిరం విజయవంతమైంది. తొలుత ఈ వైద్య శిభిరంను జనరల్ ఎండి ఫిజిషియన్ డాక్టర్ కొల్లు అనుధీప్ ప్రారంభించారు. ఈ వైద్య శిభిరంలో 108 మంది షుగర్ వాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించారు. శ్రీశ్రీనివాస డయాబెటిక్ సెంటర్ వారు రక్త పరీక్షలు నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో వసుంధర ఒకేషనల్ కళాశాల విద్యార్డులు వైద్య సేవలకు సహకరించారు. ఈ శిభిరంలో మ్యాక్స్ విజన్ ఖమ్మం కంటి హస్పిటల్ వారు 54 మంది పేషంట్‌లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో డాక్టర్ కొల్లు అనుధీప్‌తో పాటు డాక్టర్ ధర్మేంద్ర రోగులకు వైద్య సేవలు చేసారు. వైద్య శిభిరం నిర్వాహకులు, సిపిఎం నాయకుడు ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు వైద్య సేవలను మరింతగా విస్తృతం చేసేందుకే వైద్య శిభిరంలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల నెల వైద్య శిభిరం నిర్వహకులు నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, సిరికొండ ఉమామహేశ్వరీ, సామాల మల్లిఖార్జున్, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, సిరికొండ నాగేశ్వరరావు, కూచిపూడి శ్రీదేవి, అపర్ణ, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు ప్రభాకరరావు మృతి పట్ల ప్రెస్ క్లబ్ సంతాపం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



సీనియర్ జర్నలిస్టు, మండల మాజీ రిపోర్టర్ పెందుర్తి ప్రభాకరరావు (62) ఆదివారం హైదరాబాద్‌లో అనారోగ్యంతో మృతి చెందారు. జర్నలిస్ట్ పెందుర్తి ప్రభాకరరావు మృతి పట్ల నేలకొండపలి ్ల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు అత్తులూరి హనుమంతరావు, గౌరవ సలహదారుడు కొల్లి హరీష్‌బాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డేగల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోళ్ళ బుచ్చాలు, ఉపాధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, సహయ కార్యదర్శి ఎల్లుట్ల సైదులు, కోశాధికారి బైరం ప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు మేళ్ళచెర్వు వెంకటేశ్వర్లు, ఎన్.డి.కర్ణ, మామిడి వెంకన్న, కందరబోయిన వెంకటేశ్వర్లు, కోలేటి నారాయణ, కందికొండ శ్రీనివాసరావు తమ ప్రగాడ సంతాపం తెలిపి, నివాళులు అర్పించారు.

## మానవత్వంతో వానరానికి దహన సంస్కారాలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



ప్రమాదవశాత్తు మృతి చెందిన వానరంకు ఆదివారం నేలకొండపల్లి నందు గ్రామ పంచాయతీ సిబ్బంది, రిక్షా కార్మికులు రిక్షాలో ఊరేగింపుగా తీసుకు వెళ్ళిదహన సంస్కారాలు జరిపి మానవత్వంను ఘనంగా చాటుకున్నారు. గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ధానిక గ్రామ పంచాయతీ సిబ్బంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంతా రామమయం

**-రామనామంతో మారుమ్రోగిన భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం**

**-భద్రాద్రి రామయ్య దర్శనార్థం పోటెత్తిన భక్తజనం**

**-రామయ్య కళ్యాణాన్ని అధిక సంఖ్యలో వీక్షించి తరించిన దంపతులు**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం దేవస్థానంకు ఆదివారం అనేకమంది భక్తులు పోటెత్తారు. దేవస్థాన పరిసర ప్రాంగణమంతా రామనామంతో మారుమ్రోగింది. భక్తులు ఇబ్బందులు పడకుండా దేవస్థాన సిబ్బంది క్యూలైన్‌లను పర్యవేక్షించి సకాలంలో శ్రీస్వామి వారి దర్శనం కలిగేలా చర్యలు చేపట్టారు. అనేకమంది భక్తులు ఉదయం సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన సేవలలో పాల్గొన్నారు. అదేవిధంగా మూల వరులకు సువర్ణపుష్ప అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ప్రాంగణంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామరక్షా పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. సాయంత్రం పవళింపు సేవల్లో పాల్గొన్నారు.

-కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు.



ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## రామయ్య సేవలో ప్రముఖులు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, టీఎస్‌పీఎస్‌సీ మాజీ చైర్మన్ గంట చక్రపాణి, ఆంధ్రజ్యోతి సంపాదకులు కే.శ్రీనివాస్‌లు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా వీరు అంతరాయలం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మితాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థాన అదికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## 2023 హజ్ యాత్రకు మార్గదర్శకాలు విడుదల

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

షేక్ మక్బూల్ తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఇండియా హజ్ కమిటీ మార్గదర్శకాలు ప్రకారం ఈ నెల 13 సాయంత్రం 4గంటలకు హైదరాబాద్ హజ్ హౌస్ నుంచి హజ్ ధరఖాస్తు స్వీకరణ ప్రారంభం కానుంది. చివరి తేదీ మార్చి 10లోగా ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దీనికి ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, పాస్ ఫోటో 4, ఓటర్ గుర్తింపు కార్డు జిరాక్స్ కలిగి ఉండాలన్నారు. ఈ సారి 70సంవత్సరాలపై బడిన వారికి అవకాశాలున్నాయని, ప్రతి ఒక్కరికి మెడికల్ పిట్‌నెస్, కోవిడ్-17 వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ జిరాక్స్, పోలియో టీకా జిరాక్స్, ఆర్టీపీసీర్ పరీక్ష చేయించుకోవాలని షేక్ మక్బూల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# భాజపా-భారాస పార్టీలు మిలాఖత్

**-అందుకనే నేటి వరకు కవితను అరెస్టు చేయలేదు**

**అశ్వాపురం,ఫిబ్రవరి12,ప్రభాతవార్త.**



కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ-రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీలు ఎకేతాను ముక్కలని,రెండు పార్టీల మిలాఖత్,లోపాయికార ఒప్పందం కారణంగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత పేరు ఇడి చార్జిషీట్‌లో నమోదు చేసినప్పటికీ నేటివరకు ఆమెను అరెస్టు చేయలేదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపించారు.హాత్‌సే హాత్ జోడో యాత్రలో భాగంగా ఆయన శనివారం రాత్రి అశ్వాపురం సమీపంలోని గొల్లగూడెం వద్ద బసచేశారు.ఆదివారం విశ్రాంతిదినం కావడంతో బసచేసిన ప్రాంతంలో ఆదివారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లిక్కర్ స్కాంలో మిగతా దోషులను అరెస్టుచేసిన ఇడి,కవితను అరెస్టు చేయడానికి వెనుకాడుతోందని,ఆమెను విచారించడానికి ఆమె కోరుకున్న సమయంలో ఆమె ఇంటివద్దనే విచారించడం వెనుక మతలబేంటని ప్రశ్నించారు.కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల తీరును ఎండగట్టారు.కాంగ్రెస్ పార్టీలో గెలిచి,పార్టీ ఫిరాయించిన 12మంది ఎమ్మెల్యేలపై చట్టపరమైన చర్యలు తీసుకునేంతవరకు వదలమని,వారు మళ్ళీ ఎన్నికలలో గెలవకుండా అడ్డుకుంటామని తెలిపారు.మణుగూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని పినపాక శాసనసభ్యుడు తిరిగి అప్పగించాలని,పదవులు శాశ్వతంకాదని,జనవరి నెలలో రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు.ధనిక రాష్ట్రంగా వున్న తెలంగాణాను ప్రభుత్వోద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితికి దిగజార్చారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో ప్రతినెల మొదటి తారీఖున జీతాలు తీసుకున్న ప్రభుత్వోద్యోగులు నేడు ప్రతినెల 15తర్వాతనే ఏరోజు పడతాయోనని ఎదురు చూస్తున్నారని,వాహన,ఇంటి,ఇతర వినియోగాలకు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు సకాలంలో ఈఎంఐలు చెల్లించలేక,నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు.కేసీఆర్ కుటుంబపాలనకు చరమగీతం పాడేరోజులు దగ్గరపడ్డాయని అన్నారు.



## ముత్యాలమ్మ జాతరకు పోటెత్తిన భక్తజనం

**-భక్తులతో కిక్కిరిసిన ఆలయ పరిసర ప్రాంతాలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరలో ఆదివారం భక్తులు పోటెత్తారు. ఈ నెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు 9 రోజుల పాటు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరను ఆలయ కమిటీ, గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. కోరిన కోరికలు తీర్చే తల్లిగా శ్రీముత్యాలమ్మ అమ్మవారి రాష్ట్రం నలుమూలలా ఎంతో ప్రసిద్ధి గాంచారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఈ జాతరలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులను చెల్లించుకుంటారు. జాతర ఏడవ రోజు అమ్మవారిని నూతన పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అమ్మవారిని అలంకరించారు. సారపాక వాస్తవ్యులు మేడారం హనుమాన్‌రెడ్డి దంపతులు, భద్రాచలం వాస్తవ్యులు గొర్సా నాగరాజు, వాణి దంపతులు, దల్లి ఆనందప్రభాకర్‌రెడ్డి, శివలీలదంపతులు, వారి కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టు వస్త్రములు, పూలమాలలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సెలవు దినం కావడంతో దుమ్ము గూడెంకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీదేవీ డ్రామా కంపెనీ ఫ్రేం పల్సర్‌బైక్ ఝాన్సీ, రమేష్ మాస్టర్ ఆధ్వర్యంలో బాలు రైడర్స్ అనే డ్యాన్స్ హంగామా కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. ఇదిలా ఉండగా సోమవారం జాతర 8వ రోజు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విజయనగరం జిల్లా శ్రీదేవీ డ్రామా కంపెనీ పల్సర్ బైక్ సినీ సింగర్ రమణ బృందం వారిచే రేలా రేలా సినీ ఫోక్ సాంగ్స్ అనే కార్యక్రమం జరగనున్నది. అమ్మవారి జాతర ఈ నెల 14వ తేదీ మంగళవారంతో ముగియనుండడంతో భక్తులు తమ మొక్కుబడులను అమ్మవారికి చెల్లించాల్సిందిగా ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## సెల్ఫీ విత్ రంగోలి విజేతలకు బహుమతులు పంపిణీ

**- పాల్గొన్న హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు**

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:**



డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించిన సెల్ఫీ విత్ రంగోలి విజేతలకు బహుమతి ప్రధానోత్సవాన్ని ఆదివారం మండలంలోని శ్రీనగర్‌కాలనీలో జరిగిన కార్యక్రమంలో హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ప్రతీ ఒక్క మహిళ సంక్రాంతి పండుగను కనులకు కట్టినట్లుగా వారి కళా నైపుణ్యాన్ని వెలికితీసి ప్రదర్శించడం జరిగిందని కొనియాడారు. ఇదే విధంగా మహిళలకు ప్రతీ ఒక్క కార్యక్రమంలో చోటు కల్పిసూనత వారు అన్ని రంగాల్లో బలపడే విధంగా చేయూతనిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవంతం చేయాలని మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం, ఫిబ్రవరి 12 - ప్రభాతవార్త:**

పాల్వంచలోని కేటీపీఎస్ ఏడో దశలో విద్యుత్ ప్లాంట్‌లో ప్రమాదశాత్తు శనివారం మద్యాహ్నం జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఇద్దరు ఆర్టిజన్లు, ఒక ఏఈ తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అసెంబ్లీ నుంచి నేరుగా సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి వెళ్లి ఐసీయూలో ఉన్న ఆర్టిజన్లు వరదరాజు, మల్లికార్జున్, ఏఈ విజయ్‌కుమార్‌లను పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదే విధంగా కేటీపీఎస్ సీఎండీ ప్రభాకర్‌రావు, చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి వీలైనంత త్వరగా కార్మికులను పూర్తి వైద్య సహాయం అందించి వారికి, వారి కుటుంబానికి తగిన న్యాయం చేడాలని చెప్పారు.